

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

గత పదేళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ చేస్తోన్న కృషి, చేపట్టిన కార్యక్రమాలతో దేశం ఆర్థికంగానే కాదు, అన్ని విధాలా బలమైన శక్తిగా మారుతోంది. ప్రపంచంలో భారతదేశాన్ని ఇంతగా బ్రాండ్ చేసిన ఏకైక ప్రధాని నరేంద్రమోదీనే. ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్యక్రమాలతో భారతదేశం ప్రపంచంలో రెండవ లేదా అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థగా దూసుకుపోవడం ఖాయమని నమ్ముతున్నా. ధృడమైన సాహసోపేతమైన నిర్ణయాలు, సుపరిపాలన, గుడ్ పొలిటిక్స్, ప్రత్యేక ఆకర్షణ, కమ్యూనికేషన్.. ఇవే ఆయనను విజయమార్గాలలో నడిపిస్తున్నాయి. -'వికసిత్ భారత్ 2047' సాధనకు జీరో పావర్టీ, మౌలిక సదుపాయాల కల్పన, లాజిస్టిక్ ఖర్చులు తగ్గించడం, పెద్దఎత్తున ఉద్యోగాల కల్పన, తక్కువ రేటుకే విద్యుదుత్పత్తి, నైపుణ్యం, మానవవనరులు, నదుల అనుసంధానం, జనాభా నిర్వహణ, టెక్నాలజీ ఇంటిగ్రేషన్ వంటి అంశాలపై దృష్టి పెట్టాలి.

- ఎన్డీయే సీఎంల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



## పరిశ్రమలకు రెడ్‌కార్పెట్

ఏపీలోని ఎన్డీయే సర్కారు అత్యుత్తమ పారిశ్రామిక విధానాలు రూపొందించుకుని -పెట్టుబడుల కోసం ఎదురుచూస్తోంది. ప్రభుత్వం తెచ్చిన కొత్త పాలసీలతో.. సమర్థులైన యువత, స్నేహ పూర్వక ప్రభుత్వం, మౌలిక సదుపాయాలతో పెట్టుబడులకు ఏపీ ఇప్పుడు స్వర్గధామం. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రాష్ట్రం రెడ్‌కార్పెట్ స్వాగతం పలుకుతోంది. మేము దేశంలో అత్యుత్తమ వ్యాపార వాతారణ వ్యవస్థను నిర్మిస్తున్నాము. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు మంచి సమయం మించిన దొరకదు. ఇప్పుడు పెట్టుబడులు పెడితే.. మీకు వ్యాపారాభివృద్ధి. రాష్ట్రానికి ఆర్థిక సామర్థ్యం పెంపు.

- ముఖ్యమంత్రి చంద్రబాబు

3 లో

# భారత్ బ్రాండ్.. మోదీ

- దృఢమైన నిర్ణయాలతో ప్రపంచనేతగా ఎదిగారు..
- ప్రపంచంలో అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థ దిశగా భారత్
- ఎన్డీయే సీఎంల భేటీలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంస
- మోదీ విజయాలనే అలవాటు చేసుకున్నారంటూ చమత్కారం
- వికసిత్ భారత్ 2047పై చంద్రబాబు కీలకోపన్యాసం

2 లో



## నేడు తెదేపా ప్రజాప్రతినిధులతో సీఎం విస్తృతస్థాయి సమావేశం

అమరావతి (చైతన్య రథం): ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటై 125 రోజుల పాలన సాగిన నేపథ్యంలో తెదేపా ప్రజాప్రతినిధులతో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్రకార్యాలయంలో శుక్రవారం జరిగే సమావేశానికి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు హాజరవుతారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి పార్టీ నేతలకు దిశానిర్దేశం చేస్తారు. ఎన్డీయే ప్రభుత్వం గత 125 రోజుల్లో సాధించిన విజయాలు, అమలు చేసిన హామీలు, రాష్ట్రాభివృద్ధిని కాంక్షిస్తూ తెస్తోన్న కొత్త పాలసీలు.. ఇలా అనేక అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై మార్గదర్శకం చేస్తారు.

## ప్రజాదర్బార్ వినతులకు సత్వర పరిష్కారం



- సిబ్బందికి మంత్రి నారా లోకేష్ ఆదేశాలు
- 43వ రోజు "ప్రజాదర్బార్"కు తరలివచ్చిన ప్రజలు
- కుమారుడిని హత్య చేసిన వారిని శిక్షించండి
- భూమిని కబ్జాచేసి జగనన్న కాలనీలకు ఇచ్చారు
- పలు సమస్యలపై మంత్రికి విన్నపాలు

4

## తప్పుడు రాతల జగన్ మీడియా సాక్షిపై.. మంత్రి లోకేష్ న్యాయపోరాటం

- రూ.75 కోట్లకు పరువు నష్టం దావా
- ఈ కేసులో ఒకసారి క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తి
- నేడు మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్
- విశాఖ 12వ అదనపు జిల్లా కోర్టుకి హాజరు కానున్న మంత్రి లోకేష్

5



## స్వర్ణకారుల 60 ఏళ్ల కల నెరవేర్చారు

- స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుపై లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ హర్షం
- మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన సొసైటీ ప్రతినిధులు
- మంగళగిరిని గోల్డ్ హబ్‌గా రూపొందిస్తామని మంత్రి ఉద్ఘాటన

5



## తడ వద్ద తీరం దాటిన వాయుగుండం

- రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో భారీ వర్షాలు
- విశాఖ, కాకినాడ తీరాల్లో ఎగిసిపడ్డ అలలు

- వివరాలు 10 లో..

## డోన్ సీఐ అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నాడు

- టీడీపీ నాయకుడిని దారుణంగా కొట్టాడు
- ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు
- హెూంమంత్రి వంగలపూడి అనిత సీరియస్
- విచారించి సస్పెండ్ చేయాలని ఆదేశం



6



## డయేరియా బాధితులకు అత్యుత్తమ వైద్యసేవలు

- నీరు కలుషితం కాకుండా చర్యలు
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టీకరణ
- గుర్లలో డయేరియా బాధితులకు పరామర్శ

3

## కౌలు రైతులకు మరింతగా రుణాలివ్వాలి



- బ్యాంకులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలి
- వ్యవసాయ అనుబంధ రంగాలకు తోడ్పాటు ఇవ్వాలి
- ఎంఎస్ఎంఈ రంగాన్ని ప్రోత్సహించాలి
- ఐదేళ్ళలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యం
- వరదల్లో బ్యాంకుల తోడ్పాటుకు ప్రభుత్వం తరపున అభినందనలు
- ఎస్ఎల్బీసీ సమావేశంలో వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

7

# భారత్ బ్రాండ్.. మోదీ



- దృఢమైన నిర్ణయాలతో ప్రపంచనేతగా ఎదిగారు..
- ప్రపంచంలో అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థ దిశగా భారత్
- ఎన్డీయే సీఎంల భేటీలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంస
- మోదీ విజయాలనే అలవాటు చేసుకున్నారంటూ చమత్కారం
- వికసిత్ భారత్ 2047పై చంద్రబాబు కీలకోపన్యాసం

చండీగఢ్: 'వికసిత్ భారత్ 2047' ప్రధాన అజెండాగా ఎన్డీయే ముఖ్యమంత్రుల సమావేశం హర్యానాలో గురువారం రాత్రి జరిగింది. నిర్దేశిత సమయంలో లక్ష్య సాధనకు ఎలాంటి మార్గాన్ని అనుసరించాలన్న అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలకోపన్యాసం చేశారు. గత పదేళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ చేస్తోన్న కృషి, చేపట్టిన కార్యక్రమాలతో దేశం ఆర్థికంగానే కాదు, అన్ని విధాలుగా బలమైన శక్తిగా మారుతోందని అన్నారు. ప్రపంచంలో భారతదేశాన్ని ఇంతగా బ్రాండ్ చేసిన ఏకైక ప్రధాని నరేంద్రమోదీనే అంటూ చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్యక్రమాలతో భారతదేశం ప్రపంచంలో రెండవ లేదా అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థగా దూసుకుపోవడం ఖాయమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. నరేంద్రమోదీ కేవలం విజయాలనే అలవాటు చేసుకున్నారని చమత్కరిస్తూనే.. దృఢమైన సాహసోపేతమైన నిర్ణయాలు, సుపరిపాలన, గుడ్ పాలిటిక్స్, ప్రత్యేక ఆకర్షణ, కమ్యూనికేషన్.. ఇవే ఆయనను విజయమార్గాలలో నడిపిస్తున్నాయని అన్నారు. ప్రధాని మోదీ తన డైనమిక్ నాయకత్వంతో భారతదేశాన్ని, భారతీయులను ప్రపంచ వేదికపై ముందుకు నడిపిస్తూ ప్రపంచ నాయకుడిగా ఎదిగారంటూ ప్రశంసల జల్లు కురిపించారు. గుజరాత్ సీఎం అయినప్పటి నుంచి మోదీ ఏ ఎన్నికల్లోనూ ఓటమి చూడలేదన్న విషయాన్ని ప్రస్తావిస్తూనే.. ఇది ప్రజల ఆకాంక్షలు, అనుబంధంపై మోదీజీ ముద్ర తెలియజేస్తుందని అన్నారు. ఇక -వికసిత్ భారత్ 2047' సాధనకు ఆత్మనిర్భర్ భారత్, జీరో పావర్టీ, మౌలిక సదుపాయాల కల్పన, లాజిస్టిక్ ఖర్చులు తగ్గించడం, పెద్దఎత్తున ఉద్యోగాల కల్పన, తక్కువ రేటుకే విద్యుదుత్పత్తి, నైపుణ్యం, మానవవనరులు, నదుల అనుసంధానం, జనాభా నిర్వహణ, టెక్నాలజీ ఇంటిగ్రేషన్ వంటి అంశాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఎలాంటి విధానాలు అనుసరించాలన్న అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన దిశానిర్దేశ ఉపన్యాసం అటు ప్రధాని సహా ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులనూ మంత్రముగ్ధులను చేసింది. ప్రసంగంలో తన ఆలోచనలు, అభిప్రాయాలను స్పష్టంగా ప్రకటించి ముఖ్యమంత్రి చంద్రబాబు గౌరవ మన్ననలు అందుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగానికి సూచనలు, ప్రతిపాదనలు అందిస్తూనే ప్రధాని మోదీ సహా ముఖ్యమంత్రులను అభినందనలు తెలిపారు. ఇక, ప్రధాని తన ప్రసంగంలో చంద్రబాబు ప్రస్తావించిన అనేక అంశాలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. ఆయనతోవున్న అభివృద్ధి సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. అటల్ బిహారీ వాజపేయి ప్రధానిగావున్న సమయంలో కాశ్మీర్‌లో జరిగిన ఎన్డీయే సమావేశాన్ని ప్రస్తావిస్తూ.. 'మా రాష్ట్రాల్లో సంస్కరణలకు మేం సిద్ధంగా ఉన్నాం' అని చంద్రబాబు, తాను ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. సంస్కరణలతో పేదలకు లబ్ధిచేకూరుతుందని.. అంతిమంగా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని నాటి ఎన్డీయే ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రధాని వాజపేయికి సుస్పష్టంగా చెప్పామని గుర్తు చేసుకున్నారు.

### నాయబ్ సింగ్ సైనీకి అభినందనలు

గురువారం ఉదయం చండీగఢ్ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు విమానాశ్రయంలోనే అపార గౌరవ స్వాగతం లభించింది. హరియాణాలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన నేపధ్యంలో.. ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఏపీ సీఎం చంద్రబాబు హాజరయ్యారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం వేగంగా ముందుకెళ్లగలదని ఆకాంక్షిస్తూనే.. సీఎం బాధ్యతలు స్వీకరించిన నాయబ్ సింగ్ సైనీకి చంద్రబాబు అభినందనలు తెలిపారు. పంచకులలో జరిగిన కార్యక్రమానికి ఎన్డీయే కూటమి నేతలు ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, ఏపీ సీఎం చంద్రబాబు, భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు తదితరులు హాజరయ్యారు.









చైతన్యరథం

# ప్రజాదర్బార్ వినతులకు సత్వర పరిష్కారం

- సిబ్బందికి మంత్రి నారా లోకేష్ ఆదేశాలు
- 43వ రోజు "ప్రజాదర్బార్"కు తరలివచ్చిన ప్రజలు
- కుమారుడిని హత్య చేసిన వారిని శిక్షించండి
- భూమిని కబ్జాచేసి జగనన్న కాలనీలకు ఇచ్చారు
- పలు సమస్యలపై మంత్రికి విన్నపాలు



అమరావతి (చైతన్యరథం): ప్రజాదర్బార్‌లో వివిధ సమస్యలపై వచ్చే వినతుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సిబ్బందిని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపడంతోపాటు పరిష్కారం అయ్యేంత వరకు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో గురువారం మంత్రి లోకేష్ 43వ రోజు "ప్రజాదర్బార్"కు మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలి వచ్చి తమ సమస్యలను ఏకరవు పెట్టారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు

కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న తన ఏకైక కుమారుడిని తోటి డ్రైవర్లు కలిసి హత్య చేశారని, విచారించి నిందితులను శిక్షించాలని ఉండవల్లికి చెందిన ఏపూరి వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. కుటుంబానికి ఆధారమైన కుమారుడిని కోల్పోవడంతో అనారోగ్యానికి గురయ్యాయని, పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

అనారోగ్యంతో భర్త మరణించడంతో తన ఇద్దరి పిల్లల పోషణ భారంగా మారిందని, ఇల్లు మంజూరు చేయడంతో పాటు స్వయం ఉపాధి కల్పించి ఆదుకోవాలని నులకపేటకు చెందిన కొండ సుశీల కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

అమరావతి రాజధాని పరిధిలో గత 50 ఏళ్లుగా వ్యవసాయ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నామని, గత ప్రభుత్వం రాజధాని రైతు కూలీ పెన్షన్ నిలిపివేసిందని, తిరిగి పునరుద్ధరించాలని ఉండవల్లికి చెందిన పెయ్యాల శ్రీరామమూర్తి, భూపతిరాజు సత్యనారాయణ రాజు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ప్రజారాజధాని అమరావతి నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్ కింద సేకరించిన తమ భూమికి వార్షిక కౌలు అందడం లేదని, విచారించి కౌలు మంజూరుయ్యేలా చర్యలు తీసుకోవాలని నిడమర్రుకు చెందిన చల్లా పెద్ద అంకమరావు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి కౌలు అందేలా చూస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

బీ.కామ్ కంప్యూటర్స్ చదివిన తనకు ఎయిమ్స్‌లో ఉద్యోగ అవకాశం కల్పించాలని మంగళగిరికి చెందిన షేక్ మహమ్మద్ రఫి కోరారు. పరిశీలించి తగిన ఉద్యోగం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

తమ కుటుంబానికి వారసత్వంగా సంక్రమించిన 5.48 ఎకరాల అసైన్డ్ భూమిని వైసీపీ నేతలు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని.. జగనన్న ఇళ్ల నిర్మాణానికి ఇచ్చి సొమ్ముచేసుకున్నారని గుంటూరు జిల్లా ఓబులనాయుడు పాలెంకు చెందిన సిద్దెల కిరణ్.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. వైసీపీ నేతలైన కేశం హరినాథ్, దుగ్గింపూడి అంజిరెడ్డి, వీఆర్‌ఏ పొత్తూరు పద్మ, పొత్తూరు భాగ్యరాజులు తమను నమ్మించి మోసం చేశారని కన్నీటిపర్యంతమయ్యారు. నిషేధిత జాబితా నుంచి తమ పొలాన్ని తొలగిస్తామని చెప్పి తమ వద్ద రూ.3 లక్షల నగదు, 50 గ్రాముల బంగారాన్ని లంచంగా తీసుకోవడంతో పాటు అనంత రం మాయమాటలు చెప్పి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని, సదరు భూమిని జగనన్న కాలనీలకు ఇచ్చి తమకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ఇటీవల సంభవించిన వరదల్లో ట్యాక్సీగా తిప్పుకుంటున్న తన కారు మునిగి పూర్తిగా పాడైపోయిందని, మరమ్మతులకు తగిన ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం హనుమంతపురానికి చెందిన కొడాలి కరుణాకర్ బాబు విజ్ఞప్తి చేశారు. కారుకు ఇన్సూరెన్స్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నానని వాపోయారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

రైతు సేవా కేంద్రాల్లో పనిచేస్తున్న టీఏ, డీఈవో, హెల్పర్ల కాంట్రాక్ట్ కాలపరిమితి 11 నెలలకు రెన్యువల్ చేయడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎన్టీఆర్ జిల్లాకు చెందిన సిబ్బంది.. మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

డిగ్రీ చదివిన తన దివ్యాంగ కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని గుంటూరు శ్రీనగర్‌కు చెందిన బొంతల శ్రీనివాసరావు కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని గుంటూరు జిల్లా మందడం గ్రామానికి చెందిన పిల్లపాగ రోశమ్మ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.













## తప్పుడు రాతల జగన్ మీడియా సాక్షిపై..

# మంత్రి లోకేష్ న్యాయపోరాటం

- రూ.75 కోట్లకు పరువు నష్టం దావా
- ఈ కేసులో ఒకసారి క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తి
- నేడు మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్
- విశాఖ 12వ అదనపు జిల్లా కోర్టుకి హాజరు కానున్న మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): చినబాబు చిరుతిండి..25 లక్షలండి పేరుతో సాక్షిలో అచ్చేసిన అసత్య కథనంపై మంత్రి నారా లోకేష్ తన న్యాయపోరాటం కొనసాగిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగా తన పరువు ప్రతిష్టలకు భంగం కలుగజేసేందుకు అవాస్తవ కథనాలు ప్రచురించారంటూ రూ.75 కోట్లకు పరువు నష్టం కేసుని నారా లోకేష్ తరఫున సీనియర్ న్యాయ వాది దొద్దాల కోటేశ్వరరావు విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో దాఖలు చేశారు. కేసు విచారణ వివిధ దశలు దాటుకుని గత ఆగస్టు 29న లోకేష్ క్రాస్ ఎగ్జామినేషన్ జరిగింది. మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ ఈ నెల 18వ తేదీ శుక్రవారం జరగనుండడంతో మంత్రి నారా లోకేష్ కోర్టుకి హాజరు కానున్నారు. చినబాబు చిరుతిండి.. 25లక్షలండి హెడ్డింగ్‌తో 2019 అక్టోబర్ 22న సాక్షిపత్రికలో కల్పిత కథనం ప్రచురించారు. ఆ కథనం సత్యదూరంగా ఉందంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన న్యాయవాదుల ద్వారా సాక్షి పత్రికకు రిజిస్టర్ నోటీసుని పంపించారు. అయినప్పటికీ సాక్షి ఎటువంటి వివరణ వేయకపోవడం, నోటీసులకు స్పందించకపోవడంతో సాక్షిపై రూ.75 కోట్లకు పరువునష్టం దావా వేశారు. సాక్షిలో ప్రచురించిన తేదీల్లో అసలు తాను విశాఖలోనే లేనని, ఉద్దేశపూర్వకంగా తనను అభాసుపాలు చేసేందుకు వండివార్చిన కథనం అని తేలిందని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. గత టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా విశాఖపట్నం చాలాసార్లు వచ్చినా, ఎయిర్ పోర్ట్‌లో ఎటువంటి ప్రొటోకాల్ సౌకర్యాలు తాను స్వీకరించలేదని, తప్పుడు కథనం రాసి తన పరువుకి భంగం కలిగించిన సాక్షిపై చర్యలు తీసుకోవాలని లోకేష్ కోరుతున్నారు.

# స్వర్ణకారుల 60 ఏళ్ల కల నెరవేర్చారు

- స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుపై లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ హర్షం
- మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన సొసైటీ ప్రతినిధులు
- మంగళగిరిని గోల్డ్ హబ్‌గా రూపొందిస్తామని మంత్రి ఉద్ఘాటన



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుచేసి స్వర్ణకారులను ఆదుకుంటామని మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకున్నారు. ఈ మేరకు కార్పొరేషన్ ఏర్పాటుపై మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసు కున్నారు. దీంతో కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన మంత్రి నారా లోకేష్‌ను మంగ ళగిరికి చెందిన లక్ష్మినరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కలిసి గురు వారం కృతజ్ఞతలు తెలియజేశారు. కేట్ కట్ చేయించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం మంత్రిని శాలువాలతో సత్కరించారు. స్వర్ణకారుల 60 ఏళ్ల కలను మంత్రి నారా లోకేష్ నెరవేర్చారని హర్షం వ్యక్తం చేశారు. మంత్రి చొరవతో దేశంలోనే మూడో స్వర్ణకార కార్పొరేషన్ రాష్ట్రంలో ఏర్పాటుకానుంది. గతంలో మంగళగిరిలో నారా లోకేష్ చేతులమీదుగా లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటైంది. ప్రతిపక్షంలో ఉండగానే స్వర్ణకారులకు అవసరమైన వివిధ పరికరాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించి అందరూ కలిసి కూర్చొని విధివిధానాలు రూపొందించాలని కోరారు. మంగళగిరిని గోల్డ్ హబ్‌గా రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులతో పాటు పెద్దఎత్తున స్వర్ణ కార్మికులు పాల్గొన్నారు.



# ఆపదవేళ అండగా..

- వరద బాధితులకు పలువురి విరాళం
- మంత్రి లోకేష్‌కు చెక్కులు అందజేత

అమరావతి (చైతన్యరథం): వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు దాతలు ముందుకు వచ్చారు. ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను గురువారం కలిసి విరాళాలు అందజేశారు. ఆపదవేళ అండగా నిలిచిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. విరాళాల వివరాలు..

కోనసీమ జిల్లా రాయవరానికి చెందిన సాయితేజ విద్యానికేతన్ యాజమాన్యం - రూ.4,25,000.

మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాలకు చెందిన వన్ సేవా ట్రస్ట్(ఇూరా) ప్రతినిధులు - రూ.2,50,000.

విశాఖపట్నంకు చెందిన దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశ రావు- రూ.2,06,782.

పులివెందులకు చెందిన అంగడి నాగేంద్ర - రూ.66,116.

దుగ్గిరాలకు చెందిన జే.కుసుమ కుమారి - రూ.50 వేలు.

ఏ.నారాయణ రెడ్డి - రూ.10 వేలు.











## టీడీపీ కేంద్ర కార్యాలయంలో వాల్మీకి జయంత్యుత్సవాలు

అమరావతి(చైతన్యరథం): యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. గురువారం రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, టీడీపీ సీనియర్ నాయకులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. అవతారమూర్తి శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకుని ప్రజలు సన్మార్గంలో నడిచేందుకు రామాయణ గ్రంథాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి, ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షణీయమన్నారు. వాల్మీకి రామాయణాన్ని ప్రతిఒక్కరూ పఠించి సన్మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రమణ, తెలుగురైతు అధ్యక్షుడు శ్రీనివా సరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబు, దూండి రాకేష్, ములక సత్యవా ణి, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# డోన్ సీఐ అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నాడు

- టీడీపీ నాయకుడిని దారుణంగా కొట్టాడు
- ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు
- హోంమంత్రి వంగలపూడి అనిత సీరియస్
- విచారించి పోలీసులను సస్పెండ్ చేయాలని ఆదేశం



మంగళగిరి(చైతన్యరథం): డోన్ మండల టీడీపీ అధ్యక్షుడు సలింద్ర శ్రీనివాసులుపై అక్రమకేసులు పెట్టి వేధిస్తున్నాడని, ఆయనను దారుణంగా కొట్టిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంతియాజ్ బాషాపై చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా డోన్‌కు చెందిన అడ్వకేట్ లక్ష్మిశెట్టి కృష్ణప్రసాద్ గురువారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. తీవ్రగాయాలతో శ్రీనివాసులు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నాడని, సీఐ విధుల దుర్వినియోగం పై అధికారులు తక్షణమే స్పందించకుంటే ధర్నాకు దిగుతామని స్పష్టంచేశారు. స్పందించిన హోంమంత్రి వంగలపూడి అనిత జిల్లా పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి విచారించి సీఐపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే ప్రజలను ఇబ్బంది పెడుతున్న పోలీసులను సస్పెండ్ చేయాలని ఆదేశించారు. హోంమంత్రితో పాటు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, వాణిజ్య విభాగం అధ్యక్షుడు డూండి రాకేష్, తెలుగుయువత అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబు శుక్రవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

### కొడాలి అండతో కులం మార్చేసి సర్పంచ్ పదవి

– కోర్టును, అధికారులను తప్పుదోవ పట్టించి కొడాలి అండలో తప్పుడు కుల పత్రాలు సృష్టించి పదవి పొందిన తమిరిశ సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా నందివాడ మండలం తమిరిశకు చెందిన అంబేద్కర్‌నగర్ వాసులు హోంమంత్రికి వినతి పత్రం ఇచ్చారు. విచారించి చర్యలు తీసుకుంటామని ఆమె వారికి హామీ ఇచ్చారు.

– తన నుంచి ఎప్పుడో విడిపోయిన తన భార్య పిల్లలు.. తన ఆస్తి కోసం తాను చనిపోయినట్లు రిజిస్ట్రార్ కార్యాలయంలో తప్పుడు సమాచారం ఇచ్చి తన భూమిని ఇతరులకు అమ్మేశారని కృష్ణాజిల్లా కంపాడుకు చెందిన వెంకటరెడ్డి ఫిర్యాదు చేశాడు. తన భూమి తనకు ఇప్పించి న్యాయంచేయాలని విన్నవించుకున్నాడు.

### APEXCOలో సైనిక వెల్ఫేర్ డైరెక్టర్ వెంకటరెడ్డి వేషాలు

వై.ఎస్.భారతిరెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి, మాజీ ఎంపీ శ్రీనివాసరెడ్డిలకు సొంత బంధు వైన వి.వెంకటరెడ్డి APEXCOలో సైనిక వెల్ఫేర్ డైరెక్టర్‌గా ఉండి అందులో మెజారిటీ సభ్యులు వైసీపీకి చెందిన వారు ఉండేలా ప్రయత్నం చేస్తున్నారని సంఘ అధ్యక్షుడు మోటూరి శంకరరావు ఫిర్యాదు చేశారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సహాయంతో సూరెడ్డి శివకుమార్, కటకం పూర్ణచంద్రరావు, మరికొందరు కలిసి రాష్ట్రవ్యాప్తంగా అందుకోసం సైనిక సమావేశాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

– తన భర్తకు లివర్ ఆపరేషన్‌కు డబ్బులు ఇప్పిస్తామని చెప్పి తనకు, తన కూతురుకు తెలియకుండా తన భర్తపేరు మీదఉన్న ఆస్తులను తన ఆడపడుచు పి.నాగిని, అత్త గొల్లమూడి శివకుమారీలు రాయించుకుని పొలాన్ని అమ్మేసి డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని గుంటూరు జిల్లా పలకలూరుకు చెందిన గొల్లమూడి స్వర్ణలత ఫిర్యాదు చేసింది. దాంతో తన భర్త చనిపోయాడని, తనకు న్యాయం చేసి తన ఆస్తులు తనకు ఇప్పించాలని వేడుకుంది.

### వైసీపీ నేతలకు కొమ్ముకాస్తున్న పోలీసులపై ఫిర్యాదులు

వైసీపీ కార్యకర్తలు ఇంటిపై దాడి చేసి తనను, తన కుటుంబసభ్యులను అసభ్య పదజాలంతో దూషిస్తూ భయభ్రాంతులకు గురిచేసినా పోలీసులు పట్టించుకోక పోగా తమపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి వేధిస్తున్నారని అల్లూరిజిల్లా కూనవరం మండలం పోలిపాక గ్రామానికి చెందిన షేక్ రసూల్ ఫిర్యాదు చేశారు. పోలీసు అధికా రులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

– తీసుకున్న బంగారానికి ఇవ్వాల్సిన డబ్బులు అడుగుతుంటే తనపై రేప్ కేసుపెట్టి చంపిస్తానని ఎం.శిల్ప బెదిరిస్తుందని విజయవాడకు చెందిన కె.రాజేష్ ఫిర్యాదు చేశాడు. తనకు గుంటూరు పోలీసులు, నాయకులు తెలుసని బెదిరిస్తూ డబ్బులు అడిగితే ప్రాణాలు ఉండవని భయపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమెపై చర్యలు తీసుకుని తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని కోరారు.

### హత్య కేసు విచారణను వైసీపీ నేతలు అడ్డుకుంటున్నారు

– నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం సున్నిపెంట గ్రామానికి చెందిన వినుకొండ యేసు సమస్యను వివరిస్తూ తమ కుమారుడిని చంపి కర్నూలు రైల్వేట్రాక్ పై వేశారని, అనుమానితులపై ఫిర్యాదు చేస్తే స్థానిక వైసీపీ నేతలు దాన్ని విచారణకు రాకుండా అడ్డుకుంటున్నారని విన్నవించుకున్నాడు. తమ కుమారుడి హత్యపై విచారించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

– బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో ఉన్న తమ భూమిని సర్వే చేయించి ఇవ్వమంటే స్థానిక సర్వేయర్, అధికారులు పట్టించుకోవడం లేదని నందివాడ మండలం వెన్నపూడి గ్రామానికి చెందిన పొట్లూరి వెంకటసత్యనారాయణ వివరించారు. తమ భూమి పక్కన ఉన్న పెద్ద రైతుకు అధికారులు భయపడి సర్వే చేయకుండా ఆగిపోతున్నారని.. దయచేసి తమ భూమిని తమకు సర్వే చేసి అప్పగించాలని కోరాడు.

– తమ భూమి 0.70సెంట్లను కంచర్ల సుబ్బారావు, కంచర్ల శేషగిరి ఆక్రమించారని.. వారి నుంచి భూమిని విడిపించి ఆదుకోవాలని కావలి నియోజకవర్గం బోగోలు మండలం నాగులవరం గ్రామానికి చెందిన కంచర్ల వెంకటేశ్వర్లు వినతిపత్రం ఇచ్చాడు.

### వైసీపీ నేతలతో పోలీసులు కుమ్మక్కయ్యారు

తన కొడుకును చిత్రహింసలు పెట్టి చంపేశారని.. వారిపై కేసుపెట్టడానికి వెళితే గుంటూరు కొత్తపేట పోలీసులు కేసు తీసుకోకుండా వైసీపీ వాళ్లతో కుమ్మక్కై తననే అవమానిస్తున్నారని గుంటూరుకు చెందిన బడిగినేని పద్మావతి వాపోయారు. తన కుమారుడి చావుకు కారకులైన వారికి కఠిన శిక్షపడేలా చూడాలని కోరారు.

– తమను ఇనుప రాడ్లు, కర్రలతో కొట్టి చంపాలని చూసిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా కేసును రీ ఓపెన్ చేసి విచారించాలని ప్రకాశం జిల్లా పామూరు మండలం దొడ్డా వెంకటపల్లి గ్రామానికి చెందిన ఉదుముల మహేష్‌రెడ్డి అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.

– ప్రభుత్వ ఆసుపత్రులలో రక్త నిధి, రక్త నిల్వ కేంద్రాల్లో గత 18 సంవత్సరాలుగా అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 149 మంది సిబ్బంది సమస్యలను పరిష్క రించి కనీస వేతనం ఇవ్వాలని ఆ సంఘ నాయకులు, సిబ్బంది వేడుకున్నారు.

– గత 25 సంవత్సరాల నుంచి పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ మండల పరిషత్ కార్యాలయంలో రోజువారీ వేతనం నిమిత్తం బోర్ మెకానిక్‌లుగా పనిచేస్తున్నామని, తమకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనం పెంచాలని వేడుకున్నారు.





# విచారణకు సహకరించని సజ్జల

- చాలా ప్రశ్నలకు గుర్తులేదనే సమాధానం
- టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసు

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి పోలీసు విచారణకు ఏ మాత్రం సహకరించలేదు. ముందుగా సిద్ధం చేసుకున్న 38 ప్రశ్నలు అడిగితే.. చాలా ప్రశ్నలకు గుర్తులేదనే సమాధానం ఇచ్చారని మంగళగిరి సీఐ శ్రీనివాసరావు చెప్పారు. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో విచారణకు రావాలని మంగళగిరి పోలీసులు నోటీసులు జారీ చేయడంతో సజ్జల గురువారం విచారణకు హాజరయ్యారు. సజ్జల వెంట న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, తదితరులు ఉన్నారు. సజ్జలతో పాటు విచారణాధికారి వద్దకు తనను కూడా అనుమతించాలని పోలీసులతో పొన్నవోలు వాగ్వాదానికి దిగాడు.వేలు చూపించిమరీ పోలీసులను బెదిరించాడు. అయితే, విచారణ సమయంలో న్యాయవాదులను పోలీసులు అనుమతించలేదు. దీనికి కోర్టు అనుమతి తప్పనిసరి అని, ప్రస్తుతం విచారణకు సజ్జలను మాత్రమే అనుమతిస్తామని స్పష్టం చేశారు. దీంతో సజ్జల ఒక్కరే పోలీస్‌స్టేషన్ లోకి వెళ్లారు. సజ్జలను మంగళగిరి డీఎస్పీ మురళీకృష్ణ, గ్రామీణ సీఐ శ్రీనివాసరావు విచారించారు. విచారణ అనంతరం సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ సజ్జల ఏ ప్రశ్నకూ సమాధానం చెప్పలేదన్నారు. గత ప్రభుత్వంలో ప్రధాన సలహాదారుగా ఉన్న సజ్జలను తమ వద్ద ఉన్న ఆధారాలతో ప్రశ్నించామన్నారు. సజ్జలను ఫోన్ అడిగినా ఇవ్వలేదని.. విచారణకు ఏ మాత్రం సహకరించలేదన్నారు. అన్ని ప్రశ్నలకు వ్యతిరేక ధోరణిలో సమాధానాలిచ్చారు. ఘటన జరిగిన రోజు తాను అక్కడ లేనన్నారు. కానీ ఈ కేసులో సజ్జల పాత్ర ఉన్నట్లు మా వద్ద ఆధారాలున్నాయి. మూడు నెలలుగా ఈ కేసును విచారించామని, దర్యాప్తు చివరకు వచ్చిందన్నారు. చాలా మంది నిందితులు కోర్టుల ద్వారా రక్షణ పొందారని, నిందితులను అరెస్ట్ చేస్తే విచారణ త్వరగా పూర్తవుతుందన్నారు. కేసును ప్రభుత్వం సీఐడీకి అప్పగించడంతో త్వరలో విచారణ ఫైళ్ళను సీఐడీకి అప్పగిస్తామన్నారు.



వైసీపీ అధికారంలో ఉండగా 2021 అక్టోబర్ 19న ఆ పార్టీకి చెందిన మూకలు టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడికి పాల్పడ్డాయి. దీనిపై కేసు నమోదు కావడంతో ఇప్పటికే పలువురు వైసీపీ నేతలను పోలీసులు విచారించారు. ఈ కేసులో సజ్జల ప్రమేయం ఉందని గుర్తించిన పోలీసులు ఆయన విదేశాలకు వెళ్లకుండా ఇప్పటికే లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్, తలశిల రఘురాంలను ఇప్పటికే పలు దఫాలుగా పిలిపించి విచారించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా సజ్జలను విచారించారు.

చైతన్యరథం

# కౌలు రైతులకు మరింతగా రుణాలివ్వాలి



- బ్యాంకులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలి
- వ్యవసాయ అనుబంధ రంగాలకు తోడ్పాటు ఇవ్వాలి
- ఎంఎస్ఎంఇ రంగాన్ని ప్రోత్సహించాలి
- ఐదేళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యం
- వరదల్లో బ్యాంకుల తోడ్పాటుకు ప్రభుత్వం తరఫున అభినందనలు
- ఎస్ఎల్బీసీ సమావేశంలో వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని కౌలు రైతు లకు రుణాలు అందించేందుకు బ్యాంకులు మానవతా దృక్పథంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని రాష్ట్రవ్యవసాయ, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖల మంత్రి మాత్యులు కింజరపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన 228వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ(ఎస్ఎల్బీసీ) సమావేశా నికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వార్షిక రుణ ప్రణాళిక(ఏసీపీ) అమలులో 2024 ఏడాది మొదటి త్రైమాసికానికి సంబంధించి జూన్ నెలాఖరు వరకు సాధించిన ప్రగతిని సమీక్షించేందుకు జరిగిన ఈ సమా వేశంలో అజెండాలోని పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో 65శాతానికి పైగా ప్రజలు వ్యవసాయ, అను బంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ఈ రంగాల్లో బ్యాంకులు తగిన తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని కౌలు రైతులకు 9లక్షల సీసీఆర్సీ కార్డులు(సాగు హక్కుదారుల కార్డులు) ఇవ్వగా ఇప్పటివరకూ 2లక్షల మందికి మాత్రమే బ్యాం కులు రుణాలు అందించాయన్నారు. కౌలు రైతులకు రుణాలు అందించడంలో మానవతా దృక్పథంతో బ్యాం కులు ముందుకురావాలని ఆయన పునరుద్ఘాటించారు.

రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో 50 లక్షల ఎకరాలను ప్రకృతి సేద్యం కిందకు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని మంత్రి అచ్చెన్నాయుడు వెల్ల డించారు. ప్రభుత్వం ఆరు రంగాల్లో విధాన నిర్ణయాల ను ప్రకటించిందని వాటిలో ఎంఎస్ఎంఇ రంగం ప్రధా నమైన రంగమని దీనిని ప్రోత్సహించేందుకు బ్యాంకు లు అన్ని విధాలా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి 974 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరంతో పాటు అపారమైన సహజవనరులతో పాటు, పెద్దసంఖ్య లో యువత ఉందన్నారు. వివిధ రంగాల్లో యువతకు చేయూతను అందించేందుకు బ్యాంకులు అన్ని విధాలా ముందుకు రావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం ముద్రాయోజన,పీఎం విశ్వకర్మ, తదితర పథకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభు త్వం వివిధ బ్యాంకులకు లక్ష్యాలను నిర్దేశిస్తోందని, అయితే క్షేత్రస్థాయిలో ఆయా పథకాలపై ప్రజలకు తగిన అవగాహన లేకపోవడంతో అవి సక్రమంగా అమలు కావడం లేదన్నారు. వాటిపై ప్రజలకు తగిన అవగాహన కల్పించి విజయవంతానికి కృషి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

గత ప్రభుత్వం వివిధరంగాలకు కేటాయించిన నిధు లను వేరే అవసరాలకు మళ్ళించి ఆయారంగాలన్నిటినీ నిర్వీర్యంచేసి అభివృద్ధిని నిలిపి వేసిందన్నారు. వాటన్ని టినీ ఒక్కొక్కటిగా తిరిగి గాడిలో పెట్టేందుకు గత నాలు గు నెలలుగా ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సాంకేతికతను జోడించి వాటిని ముందుకుకు తీసుకువెళ్ళేందుకు బ్యాంకులు కూడా తమవంతు సహకారాన్ని అందించా లని విజ్ఞప్తిచేశారు. ఇటీవల వరదల్లో బాధితులను ఆదు కునేందుకు బ్యాంకులు కూడా ఎంతో తోడ్పాటును అం దించాయని,అందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బ్యాంకుల తరఫున పూర్తి సహకారం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ,సీఈఓ ఎ.మణిమేఖలై మాట్లాడుతూ విజనరీ లీడర్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో స్వర్ణాంధ్ర - 2047, వికసిత్ ఏపీ లక్ష్యంగా రాష్ట్రంలో అనేక వినూత్నకార్యక్రమాలు, పథకాలను అమలు చేయడం పట్ల ముందుగా బ్యాంకుల తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా సాంకేతి కత సహాయంతో సింపుల్ అండ్ ఎఫెక్టివ్ గవర్నెన్స్ విధానంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంద న్నారు. అదే విధంగా పి-4 విధానం (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్ షిప్)తో వివిధ రంగాల్లో అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. డిజిటల్ ఇనిషి యేటివ్స్, మౌలిక సదుపాయాలు, ఆర్థిక, పారిశ్రామి కాభివృద్ధి అం శాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నానికి బ్యాంకుల తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి తమ సహకా రాన్ని అందిస్తామని చెప్పారు. ఇటీవల వరదల్లో బాధి తులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేసినకృషిని మణిమేఖలై ప్రత్యే కంగా అభినందించారు.

బ్యాంకుల పనితీరు గురించి ఆమె మాట్లాడుతూ 2024-25 వార్షిక రుణ ప్రణాళిక అమలుకు సంబం ధించి ప్రాధాన్య రంగం కింద 3 లక్షల 75వేల కోట్ల రూపాయల మేర రుణాలు అందించాల్సి ఉండగా, మొదటి త్రైమాసికంలో,జూన్ 30నాటికి లక్షా 36వేల 657 కోట్లు,. 36శాతం మేర రుణాలు అందించామ ని తెలిపారు. అదే విధంగా వ్యవసాయ రంగానికి సంబంధించి 2లక్షల 64వేల కోట్లు రూపాయల రుణాలు అం దించాల్సి ఉండగా 89వేల 438కోట్ల రూపాయలు అం దించి 34శాతం,ఎంఎస్ఎంఇ రంగం కింద 87 వేల కోట్లు రుణసహాయం చేయాల్సి ఉండగా 44వేల 150 కోట్ల రూపాయలు అందించి 51శాతం లక్ష్యాన్ని సాధించి నట్లు చెప్పారు. అలాగే ప్రాధాన్యేతర రంగం కింద లక్షా 65వేల కోట్లు అందించాల్సి ఉండగా 87వేల 731కోట్ల రూపాయల మేర రుణాలందించి 53 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు చెప్పారు.



## ఏసీపీలో మెరుగైన వృద్ధి

ఫైనాన్షియల్ సర్వీసెస్ శాఖ కార్యదర్శిగా ఢిల్లీలో రాష్ట్రం తరఫున పనిచేస్తున్న నాగరాజు మద్దిరాల మాట్లాడుతూ వ్యవసాయ, ఎంఎస్ఎంఇ రంగాల్లో రుణ వితరణ బాగుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథ కాలు పీఎం జన్‌ధన్ యోజన, పీఎం జీవన్ జ్యోతి యోజన, పీఎం అటల్ పెన్షన్ యోజన, పీఎం ముద్ర యోజన వంటి పథకాలకు సకాలంలో తగిన రుణాలు అందిం చాలని సూచించారు. వార్షిక రుణ ప్రణాళిక (ఏసీపీ) అమలులో మెరుగైన వృద్ధి సాధించారన్నారు. విద్యా రుణాల మంజూరులో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తగిన రీతిలో రుణాలు విడుదల కావడం లేదని, దీనిని మెరుగు పర్చాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయేతర రంగా లైన మత్స్య, పౌల్ట్రీ, డెయిరీ వంటి రంగాల్లో మరింత పెద్ద ఎత్తున రుణాలందిం చాలని సూచించారు. ఏపీలో ప్రకృతి సేద్యం ప్రగతి బాగుందని, దీనిలో మరింత తోడ్పాటు అందిస్తామని ఆయన చెప్పారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సాగుచేసే రైతు ల్లో 90శాతం వరకు కౌలురైతులు ఉన్నారని వారికి సక్రమంగా రుణాలు అందడం లేదని, సీసీఆర్సీ కార్డు లు కలిగిన కౌలు రైతులకు తప్పకుండా రుణాలు అం దించి ఆదుకోవాలని బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు. ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పియూష్‌కుమార్ మాట్లా డుతూ 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకు కార్యాచరణ ప్రణాళికలను అమలు చేస్తు న్నట్టు చెప్పారు. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాయన్నారు.

అంతకు ముందు రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ కన్వీనర్, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా జన రల్ మేనేజర్ సీవీఎన్ భాస్కరరావు పవర్‌పాయింట్ ప్రజెంటే షన్ ద్వారా అజెండా వివరాలను తెలియ జేస్తూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక రుణ ప్రణాళిక కింద జూన్ 30నాటికి మొదటి త్రైమాసి కంలో సాధించిన ప్రగతిని వివరించారు. అలాగే బ్యాంకింగ్ కీ ఇండికేటర్ల కింద వివిధ అడ్వా న్సులు, వడ్డీలేని రుణాలు, ఎంఎస్ఎంఇ రంగాలు సహా వివిధ ప్రాయోజిత పథకాల్లో సాధించిన ప్రగతి, తదితర అంశాలపై రంగాల వారీగా సాధించిన ప్రగతిని వివరించారు.

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఏపీ రీజియన్ రీజ నల్ డైరెక్టర్ ఎఓ బషీర్, నాబార్డు డిప్యూటీ మేనే జింగ్ డైరెక్టర్ జీఎస్.రావత్, సిడ్బీ సీఎండీ మనోజ్ మిట్టల్, తదితరులు మాట్లాడారు.

ఈ సమావేశానికి తొలుత యూనియన్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఏజీఎం, ఎస్ఎల్బీ సీ కోఆర్డినేటర్ రాజబాబు స్వాగతం పలికి అజెండా అంశాలను వివరించారు. చేనేత జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి సునీత, పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి యువరాజ్,ఆర్థికశాఖ కార్యదర్శి జానకి, అదనపు కార్య దర్శి జె.నివాస్, తదితర అధికారులు, వివిధ బ్యాంకుల డీజీఎంలు, ఏజీఎంలు, ఎల్డీఎంలు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఫైనాన్షియల్ లిటరసీపై రిజర్వు బ్యాంకుప్రచురించిన పుస్తకాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు.



# గుడివాడ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- గత ప్రభుత్వంలో భూ అక్రమాలపై విచారణ
- భూముల సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



గుడ్లవల్లేరు(కౌతవరం): గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రెవె న్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన గుడ్లవల్లేరు మండలం కౌతవరంలో రూ.23 లక్షల అంచనా వ్యయంతో ఆధునీకరించిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవనాన్ని మంత్రి కొల్లు రవీంద్ర, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మలతో కలిసి ప్రారంభించారు. అనంతరం కౌతవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్‌పీ పెట్రోల్ బంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అనగాని మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంతో పెట్టుబడులు ఆకర్షించి పరిశ్ర మలు ఏర్పాటు చేసి వారి బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వం పునాది వేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో గుడివాడ అభివృద్ధి కుంటుపడిందన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి మొదటిగా ఐదు ఫైళ్లపై సంతకాలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. దీపావళి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేయనున్నట్లు తెలిపా రు. ఉప ముఖ్యమంత్రి ప్రతి పంచాయతీలో గ్రామసభలు పెట్టి 15వ ఆర్థిక సంఘం నిధు లు గ్రామ పంచాయతీలకు అందించి సర్పంచుల ఆత్మగౌరవం నిలబెట్టారని ప్రశంసిం చారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో రాష్ట్ర వ్యాప్తంగా రూ.4500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులు చేపడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన భూముల అక్రమాలపై గ్రామాల్లో అధ్యయనం చేస్తున్నామని, భూముల సమస్యలు త్వరలో పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కు కావా లని ఎమ్మెల్యే అడిగారని, గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మంత్రి హామీ ఇచ్చారు.

### ఎమ్మెల్యేల సహకారంతో గుడివాడ అభివృద్ధికి కృషి

గనులు భూగర్భవనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే రాము సేవలు అభినందనీయ మన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా దీపావళికి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో దోచుకున్న భూములపై విచారణ జరిపి వాటికి విముక్తి కలిగించనున్నట్లు తెలిపారు.

జిల్లాలో ఎమ్మెల్యేల సహకారంతో బందరు పోర్టు పనులు పూర్తి చేస్తామని, గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ కౌతవరంలో ఎన్నడూ లేని గొప్ప మెజారిటీతో గెలిపించిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా అభివృద్ధికి సహకరిస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ కూటమి నాయకులు సురేంద్రబాబు, బూరగడ్డ శ్రీకాంత్, పిన్నమనేని బాబ్జి, వల్లభనేని బాబురావు, మల్లిపెద్ది సుబ్బారావు తదితరులు సభలో మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ డీఐజీ రవీంద్రనాథ్, జిల్లా రిజిస్ట్రార్ ఎం.ఎస్. గోపాలకృష్ణమూర్తి, సబ్‌రిజిస్ట్రార్ మధుసూదన్‌రావు, జిల్లా సహకార అధికారి కె.చంద్రశేఖరరావు, డివిజనల్ సహకార అధికారి వి.వి.ఫణికుమార్, హెచ్‌పీసీఎల్ అధికారులు, గుడివాడ ఆర్డీవో బాలసుబ్రమణ్యం, తహసీల్దార్ బి.లోకరాజు, ఎంపీడీవో ఇన్‌చార్జి సారథి, తదితరులు పాల్గొన్నారు.



# నిర్ణీత ధరలకే నిత్యావసరాలు

**అధికధరలకు అమ్మితే కఠిన చర్యలు**

**పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల హెచ్చరిక**

**రైతుబజార్, సూపర్ మార్కెట్ ఆకస్మిక తనిఖీ**



అమరావతి (చైతన్య రథం): రైతు బజార్లు, సంస్థాగత రిటైల్ దుకాణాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరకే న్యాయమైన సరుకులు అందించాలన్నది ఎన్డీయే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. బహిరంగ మార్కెట్‌లలో నిత్యావసరాల ధరల నియంత్రించే ఉద్దేశంతో అన్ని రైతు బజార్లలో వంటనూనెలు, కందిపప్పు, ఉల్లి, టమాటాలను అందుబాటులో ఉంచామన్నారు. విజయవాడ పడమట రైతుబజార్, గురునానక్ కాలనీ నందు ఉషోదయ సూపర్ మార్కెట్‌ను గురువారం మంత్రి నాదెండ్ల ఆకస్మికంగా తనిఖీ చేసి స్పెషల్ కౌంటర్ ద్వారా వినియోగదారులకు తక్కువ ధరకే అందుబాటులో ఉంచిన నిత్యావసర సరుకులను పరిశీలించారు. ప్రజలకు బియ్యం, కందిపప్పు, వంటనూనె చౌక ధరలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రైతు బజార్‌లో ధరల వ్యత్యాసంపై ఎస్టేట్ ఆఫీసర్‌ను నిలదీశారు. రైతు బజారులో బియ్యం, కందిపప్పు పంపిణీకి ఏర్పాటు చేసిన కౌంటర్ల నిర్వహణకు సమయపాలన పాటించకపోవడాన్ని గుర్తించి షాపుల నిర్వాహకులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. వంటనూనెలు, ఉల్లి, టమాటా విక్రయాలపై వినియోగదారులను సమాచారం అడిగి తెలుసుకున్నారు.

అదేవిధంగా గురునానక్ కాలనీ ఉషోదయ సూపర్ మార్కెట్ సరుకుల ధరలు పరిశీలించినప్పుడు.. ప్రభుత్వం కందిపప్పు కిలో రూ.67 రూపాయలకు నిర్ణయించిన విధంగా అమ్మకాలు లేకపోవడానికి మంత్రి సూపర్ మార్కెట్ నిర్వాహకులను నిలదీశారు.. అధిక ధరకు అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వినియోగదారులకు తక్కువ ధరకే నిత్యావసర సరుకులు, వంటనూనె రైతుబజార్లు, హోల్‌సేల్, రిటైల్ దుకాణాలలో అందుబాటులో ఉంచినట్లు మంత్రి నాదెండ్ల తెలిపారు. మార్కెట్ ధరలకంటే తక్కువ ధరలకే నిత్యావసర సరుకులను వినియోగదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. పామాయిల్ లీటర్ రూ.110, సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను రూ.124, కందిపప్పు రూ.67కి వినియోగదారులకు అందుబాటులో ఉంచామన్నారు. ప్రభుత్వం కల్పించిన సదుపాయాన్ని ప్రతి వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కంగారెందుకు జైల్లోకి వెళ్లాల్సిందే జగన్‌రెడ్డి..

- ఐదేళ్లలో చేయాల్సిందంతా చేసి నేడు పెడబొబ్బలా?
- మీ పాపాలు, అవినీతి, అక్రమాలు బయటకు వస్తాయి
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ధ్వజం



విజయవాడ(చైతన్యరథం): ఐదేళ్లలో ఏ1గా జగన్మోహన్‌రెడ్డి, ఏ2గా సజ్జల చేసిన పాపాలు అన్నీ ఇన్నీ కావు..తప్పు చేసిన వాళ్లంతా కటకటాలకు వెళ్లాల్సిందేనని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. ఏ1, ఏ2గా ఉండాల్సిన తనను 131వ నిందితుడిగా పిలవడం ఏమిటని సజ్జల బాధపడుతున్నాడు. కంగారెందుకు.. మీ పాపాలు, అవినీతి కేసులు అన్నీ బయటకు వస్తా యి. తప్పు చేసిన వాళ్లంతా కటకటాలకు వెళ్లక తప్పదని స్పష్టం చేశారు. ఐదేళ్లలో ఒక సైకో పాలనతో జగన్‌రెడ్డి రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. అక్రమ అరెస్టులతో చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టించాడు..ఎంతోమంది నాయ కులను, ఎమ్మెల్యేలను జైలుకు పంపారు..నేడు శ్రీరంగ నీతులు చెబుతున్నారని మండిప డ్డారు. సోషల్ మీడియాలో పోస్టు పెడితే అడ్డగోలుగా వేలమందిని అరెస్టు చేశారు. రంగనాయకమ్మను స్టేషన్‌కు తీసుకెళ్లి దుర్మార్గంగా అవమానకరంగా ప్రవర్తించారు. టీడీపీ కార్యాలయాలపై దాడులు చేశారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీపై చేసిన దాడులకు లెక్కే లేదు. జోగి రమేష్ సహా చంద్రబాబు ఇంటిపై దాడికి వెళ్లిన వైసీపీ నాయకులందరూ శిక్ష అను భవించక తప్పదన్నారు. మీరు చేసిన అరాచకాలు, పాపాలకు మూల్యం చెల్లించుకుంటారని హితవుపలికారు. యష్ అమెరికా నుంచి వస్తే ఏ విధంగా సీఐడీ కార్యాలయానికి తీసుకు వెళ్లారు? ఎల్‌వోసీ నోటీసుల గురించి శ్రీరంగ నీతులు చెబుతావా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో ఎల్‌వోసీ నోటీసులు ఇచ్చారు. ఎంతోమంది దేశ విదేశాల నుంచి వచ్చే నాయకుల మీద మీరు అక్రమ కేసులు పెట్టారు. వేల కోట్లు అడ్డగోలుగా దోచుకున్న అవినీతి కేసులు ఉన్నాయి.. సీఐడీ విచారణలో వాస్తవాలు బయటకువస్తాయని, యంత్రాంగం చట్టబద్ధంగా పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉంది.. కేంద్రం నుంచి ఎంపీలు, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు నిధులు తీసుకువస్తున్నారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్లి ప్రధాని, హోంమంత్రి అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని పోల వరం, అమరావతి సహా ప్రాజెక్టులకు పెద్దఎత్తున నిధులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. ప్రతి ఇంటికి జాబు ఉండాలి, ఒక పారిశ్రామికవేత్త రావాలని ప్రతి ష్టాత్మక పాలసీలు తెచ్చారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నారు. బయట రాష్ట్రాలకు, దేశాలకు వెళుతున్న మన పిల్లలంతా మన రాష్ట్రంలోనే అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షిస్తున్నారు. అన్నివిధాలా ప్రభుత్వం పారదర్శకంగా ముందు కు వెళుతుందని స్పష్టం చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో నాసిరకం మద్యంతో 72 శాతం అమ్మకాలు పెంచుకుని వాసుదేవరెడ్డిని అడ్డం పెట్టుకుని రూ.99,413 కోట్లు దోచుకు న్నాడు. నాసిరకం మద్యం తాగి కిడ్నీ, లివర్ సంబంధిత వ్యాధులతో ఎంతోమంది ప్రాణాలు పోయాయి. ఐదేళ్లు ఉద్ధరించామని అబద్ధాలు, అసత్యాలతో ట్వీట్ల మీద ట్వీట్లు చేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. రూ.3500 కోట్ల పిల్లల ఫీజుల బకాయిలు కడతానని కట్టకుండా వదిలేశావు..లక్షలాది మంది పిల్లలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. నువ్వు ఎన్ని కుట్ర లు, కుతంత్రాలకు పాల్పడ్డా కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలు అన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఖాజీల సమస్యలను పరిష్కరిస్తాం

- మైనార్టీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- జగన్‌రెడ్డి రద్దు చేసిన పథకాలు పునరుద్ధరిస్తాం
- మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఫరూక్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రభుత్వ ఖాజీల సమస్యలన్నింటినీ ప్రణాళికా బద్ధంగా పరిష్కరిస్తామని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతిలోని మైనారిటీ సంక్షేమన్యాయశాఖ పేషీలో మంత్రితో రాష్ట్రంలోని ప్రభుత్వ ఖాజీల ప్రతినిధులు సమావేశమయ్యారు. తాము ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను మంత్రితో పాటు మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి కె.హర్షవర్ధన్, వక్ఫ్‌బోర్డ్ సీఈవో అబ్దుల్ ఖదీర్‌కు ఖాజీల సంఘం తరపున సవివరంగా వివరించి వినతి పత్రం అందజేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంపై మైనార్టీల్లో అపారమైన విశ్వాసం ఉందని, ఆయన పాలనలో ముస్లిం సమాజం సురక్షితంగా ఉంటుందని తాము అందరం బలంగా విశ్వసిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సమస్యలను పరిష్కరించలేదని వివరించారు. న్యాయమైన, సహేతుకమైన తమ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్న సంకేతాలివ్వాలని విన్నవించారు.

ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ రాష్ట్రం లోని ప్రభుత్వ ఖాజీలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా ప్రణాళికాబద్ధంగా పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే మైనార్టీల సంక్షేమం కోసం దుల్హన్ పథకాన్ని అమలు చేశామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం హయాంలో మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా తుంగలో తొక్కారని విమర్శించారు.

మైనార్టీ సంక్షేమ పథకాలన్నీ తిరిగి పునరుద్ధరించేందుకు ఇప్పటికే కూటమి ప్రభు త్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఖాజీలు నైతికత తో న్యాయంగా సేవలందించాలని, చట్ట పరిధిలో పని చేసి మన్ననలు పొందాలని మంత్రి సూచించారు. ప్రభు త్వ ఖాజీల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

### ఖాజీల ప్రధాన సమస్యలు

మంత్రిదృష్టికి ఖాజీలు తీసుకెళ్లిన సమస్యలలో ప్రధానంగా దుల్హన్ పథకం కింద ప్రయోజనం పొందేందుకు గత ప్రభుత్వం విధించిన అసమంజస నిబంధనను మార్చాలి. ఖాజీల చట్టం 1880కేంద్ర ప్రభుత్వ చట్టమని,ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రభుత్వ ఖాజీని మాత్రమే నియమించాలి.గతంలో మూడేళ్లు,పదేళ్ల కాల పరిమితితో ఖాజీల నియామకం జరిగింది..దానిని రద్దు చేసి వారి పోస్టులను క్రమబద్ధీకరించాలి. ముస్లిం సమాజ ప్రయోజనాల కోసం వివాహ ధ్రువీకరణ పత్రాలు (నిఖానామా), విడాకుల ధ్రువీకరణ పత్రాలు(ఖులా) అన్నీ ప్రభుత్వ అధికారుల చేత ఆమోదించబడతాయి. అయితే నిఖాచేయడానికి ఒక నిర్దిష్ట సమయం ఉంటుంది..ఆ సమయం దాటితే ఆరోజు వివాహం జరగదని కూడా పేర్కొనాలి. వధువు కుటుంబం నుంచి వర కట్నాన్ని తీసుకోలేదని పేర్కొంటూ వరుడు అతని తరపు కుటుంబం నుంచి ఒక డిక్లరేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రాంతంలో ఉన్న ఎయిడెడ్, నాన్ ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల్లో ఉర్దూ భాషను ద్వితీయభాషగా పరిగణించాలి. ప్రభుత్వ ఖాజీలకోసం ఒక ప్రత్యేకమైన యాప్‌ను క్రియేట్ చేయాలి.రాష్ట్ర వక్ఫ్‌బోర్డు నుంచి వివాహ ధ్రువీకరణ పత్రాలు జారీచేయడం ద్వారా కొన్ని సమస్యలను పరిష్కరించడానికి కృషిచేయాలి. తమిళనాడు రాష్ట్రంలో ప్రభుత్వ ఖాజీలకు ఇస్తున్న తరహాలోనే ఇక్కడ కూడా గౌరవ వేతనాలు ఇవ్వాలి. రాజధాని అమరావతిలో ఖాజీ బోర్డు, ఖాజీ భవన్ ఏర్పాటుకు ప్రత్యేక బిల్లును రూపొందించి అమలు చేయాలని మంత్రిని కోరారు.

---

### సీఎస్‌కు రిపోర్ట్ చేసిన

# నలుగురు ఐపీఎస్‌లు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర విభజన సందర్భంగా ఏపీకి కేటాయించినప్పటికీ, తెలంగాణలోనే విధులు నిర్వర్తిస్తున్న ఐఏఎస్ అధికారులు... కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, శిక్షణ(డీవోపీటీ) విభాగం ఆదేశాల నేపథ్యంలో గురువారం ఏపీలో రిపోర్టు చేశారు. ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి కాటా, రొనాల్డ్ రాస్, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ సచివాలయంలో ఏపీ సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్‌కు రిపోర్టు చేశారు. ఈ నలుగురు ఐఏఎస్ అధికారులు తెలంగాణలోనే కొనసాగేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. క్యాట్‌ను ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. తెలంగాణ హైకోర్టులోనూ వారికి చుక్కెదురైంది. దాంతో డీవోపీటీ ఆదే శాలను పాటించక తప్పలేదు. ఈ క్రమంలో నలుగురు ఐఏఎస్ అధికారులు బుధవారం సాయంత్రం తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు.

### డ్రోన్ సమ్మిట్‌కు

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడికి ఆహ్వానం

ఈ నెల 22, 23వ తేదీల్లో జరిగే అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024కు రావాల్సిందిగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిని రాష్ట్ర పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ ఎండీ కె. దినేష్ కుమార్ ఆహ్వానించారు. ఈ మేరకు రామ్మోహన్ నాయుడిని గురువారం ఢిల్లీలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.



# బోరుగడ్డకు 29 వరకు రిమాండ్

### - రాజమహేంద్రవరం జైలుకు తరలింపు



గుంటూరు (చైతన్యరథం): రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్‌ను అరెస్టు చేసిన పోలీసులు గురువారం కోర్టులో హాజరుపర్చగా ఈ నెల 29 వరకు రిమాండ్ విధిస్తూ ఐదో అదనపు మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశాలు జారీచేసింది. దీంతో అతన్ని రాజమహేంద్రవరం కారాగారానికి తరలించారు. నాడు సీఎం జగన్ అనుచరుడిగా అనేక అరాచకాలకు పాల్పడ్డ బోరుగడ్డ అనిల్ కుమార్ ఎట్టకేలకు బుధవారం పోలీసుల చేతికి చిక్కాడు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో అతని అరాచకానికి హద్దే లేకుండా పోయింది. పోలీసులు సైతం అతని వైపు చూడాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాడు. 2021లో కర్లపూడి బాబుప్రకాష్‌ను రూ.50 లక్షలు ఇవ్వాలంటూ బెదిరించిన కేసులో పోలీసులు అతన్ని అరెస్టుచేశారు. గుంటూరు నగరానికి చెందినఅనిల్..కేంద్రమంత్రిగా పనిచేసిన రాందాస్ అథవాలే అనుచరుడిగా చెప్పుకొంటూ రిపబ్లికన్‌పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్రఅధ్యక్షుడిగా చలామణీ అయ్యాడు. జగన్‌ను అన్నా అంటూ సంబోధిస్తూ తానూ పులివెందులకు చెందినవాడినేనంటూ వైసీపీతో అంటకాగాడు.

ప్రతి పక్షాలు, ప్రతిపక్షనేతలపై సభ్య సమాజం తలదించుకునేలా సామాజిక మాధ్యమాలు, టీవీ డిబేట్లలో ఇష్టానుసారం దూషించాడు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జగన్‌కు వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై అసభ్యకర పద జాలంతో విరుచుకు పడేవాడు. జగన్‌ను వ్యతిరేకిస్తూ మాట్లాడితే చంపేస్తానంటూ బెదిరింపులకు దిగేవాడు. చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్, లోకేష్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలుచేశాడు. ప్రతిపక్షాలకు చెందిన మహిళల గురించి అసభ్యకరంగా మాట్లాడి దూషించేవాడు. అప్పట్లో జగన్‌పేరు చెప్పి గుంటూరు నగరంలో దందాలు, దౌర్జన్యాలతో హల్‌చల్ చేశాడు. నాడు అధికారపార్టీ వైసీపీ అండ దండలు ఉండటంతో ఇష్టా రాజ్యంగా చెల రేగిపోయాడు. జగన్‌పేరు చెబుతుండటంతో పోలీసుల అతనివైపు కన్నెత్తి కూడా చూడలేదు.

---

# విద్యాసాగర్ రిమాండ్ పొడిగింపు

### - ముంబై నటి జెత్వానీ కేసు



విజయవాడ (చైతన్యరథం): ముంబయి నటి కాదంబరి జెత్వానీ కేసులో ప్రధాన నిందితుడు కుక్కల విద్యాసాగర్‌కు న్యాయస్థానం రిమాండ్ పొడిగించింది. విద్యా సాగర్‌కు ఈనెల 29వరకు రిమాండ్ పొడిగిస్తూ విజయవాడ నాలుగో ఏసీఎంఎం కోర్టు గురువారం ఉత్తర్వులు ఇచ్చింది. జెత్వానీకేసులో విద్యాసాగర్ ఏ1గా ఉన్నాడు. విద్యాసాగర్‌ను ఇటీవలే పోలీసులు అరెస్ట్‌చేశారు. ప్రస్తుతం అతడు విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. కాగా, ఈకేసు రిమాండ్ రిపోర్టులో పోలీసులు కుక్కల విద్యాసాగర్‌తో పాటు మరో ఐదుగురిని చేర్చారు. వీరిలో ముగ్గురు ఐపీఎస్ అధికారులే. పోలీసు ఉన్నతాధికారులైన పీ.సీతారామాంజనేయులు, విశాల్ గున్నీ, కాంతిరాణా టాటా కూడా ఈ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటుండడం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ ముగ్గురిపై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ కేసులో విద్యాసాగర్ ఏ1 కాగా, సీతారామాంజనేయులు ఏ2, కాంతిరాణా టాటా ఏ3, వెస్ట్ జోన్ గత ఏసీపీ హనుమంతరావు ఏ4, ఇబ్రహీం పట్నం గత సీఐ సత్యనారాయణ ఏ5, విశాల్ గున్నీ ఏ6గా ఉన్నారు. ఈ వ్యవహారంలో ప్రధావ నిందితుడు విద్యాసాగర్‌తో పోలీసు అధికారులు కుమ్మక్కయినట్టు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

చైతన్యరథం

# మరో 5 రోజుల్లో పూర్తి స్థాయిలో ఇసుక

- సరఫరాలో ఇబ్బందులు తొలగిస్తాం
- సమర్థవంతంగా ఉచిత ఇసుక విధానం అమలు
- సెంట్రల్ డివైడర్లలో ప్లెక్సీలు నిషేధం
- మంత్రి నారాయణ స్పష్టీకరణ
- ఇసుక రీచ్‌లను పరిశీలించిన మంత్రి



నెల్లూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తక్కువ ధరకే ప్రజలకు ఇసుక అందుబాటులోకి వచ్చేలా చూస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లాలో పెన్నానదిలో ప్రారంభం కానున్న...ఇసుక రీచ్‌లను జిల్లా కలెక్టర్ ఆనంద్, నగర కమిషనర్ సూర్యతేజ, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సంబంధిత అధికారులు, టీడీపీ నేతలతో కలిసి గురువారం మంత్రి నారాయణ సందర్శించారు. ఇసుక రీచ్‌ల వివరాలను కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ముందుగా స్థానికులు మంత్రి నారాయణను శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ జూన్ నుండి అక్టోబర్ 15 వరకు నదులు, రిజర్వాయర్లలో డ్రెడ్జింగ్ చేయొచ్చు కానీ... ఓపెన్‌గా ఇసుక తవ్వకూడదనే కూడదనే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలో కొంతమేర ఇసుక కొరత ఉందని తెలిపారు. ఆ ఇబ్బందిని అధిగమించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నెల్లూరు నగర పరిధిలో ఈ నెల 21 నుండి కొత్తగా మూడు ఇసుక రీచ్‌లు రాబోతున్నాయని చెప్పారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా మరో నాలుగు ఇసుక రీచ్‌లు వస్తాయన్నారు. రేటు తగ్గాలంటే ఇసుక సరఫరా పెర గాలన్నారు. బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఇసుక విక్రయాలపై సీఎం చంద్రబాబు స్పష్టంగా దిశా నిర్దేశం చేశారన్నారు. అన్నీ రీచ్‌లు వస్తే జిల్లాలో రోజుకు 22 వేల టన్నుల ఇసుక అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మరో 5 రోజుల్లో ఇసుక పూర్తి స్థాయిలో అందుబాటులో వుంటుందన్నారు. నెల్లూరు సిటీలోని కాలువల్లో పూడికలు తీయడం వల్లే ఎక్కడ కూడా వరద నీరు నిలబడలేదన్నారు. నగరంలో సెంట్రల్ డివైడర్లలో ఫ్లెక్సీలను నిషేధిస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో దీనిపై చట్టం చేశారని, త్వరలోనే మన రాష్ట్రంలో కూడా చట్టం చేస్తామని చెప్పారు. అలాగే నగరంలోని గోడలకు ఎవరైనా పోస్టర్లు అంటిస్తే పక్క రోజే తీసేస్తామన్నారు. ఫ్లెక్సీలు కూడా 48 గంటలు మాత్రమే ఉంచుకోవాలని, ఆ తరువాత వాటిని కూడా తీసేయాలన్నారు. అందుకు ప్రజలందరూ సహకరిం చాలని మంత్రి కోరారు. అదే విధంగా రోడ్లపై ఆవులు, పశువులు ఉండడం సరికాదన్నారు. ఎవరికి వారు పశువులను వారే షెడ్లలో ఉంచుకోవాలని కోరారు. నగరంలో డ్రైన్ల నిర్మాణానికి డిజైన్లు తయారు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. నగరాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని మంత్రి నారాయణ విజ్ఞప్తి చేశారు.

***టెండర్ల పరిశీలన***

జిల్లాలో ఈ నెల 21వ తేదీకి ఇసుక ధరలు సాధారణ స్థితికి చేరుకోవాలని అధికారులను మంత్రి నారాయణ అధికారులను ఆదే శించారు. నెల్లూరు కలెక్టరేట్ లోని శంకరన్ హాల్లో పీకే పాడు, మినగల్లు, ఇరువూరు, పల్లిపాడు ఇసుక రీచ్‌లకు దాఖ లైన టెండర్ల పరిశీలన కార్యక్ర మం మంత్రి పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లా డుతూ కేవలం సీనరేజ్, లోడింగ్, రవాణా ఖర్చులు మాత్రమే వసూలు చేస్తూ ఇసుకను ఉచితంగా ఇవ్వాలనే ధ్యేయంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈనెల 21వ తేదీ నాటికి ఇసుక ధరలు సాధారణ స్థితికి చేరాలన్నారు. జిల్లాలో మొత్తం పది స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలియజేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు ఓపెన్ రీచ్‌ల్లో దాఖలైన టెండర్ల పరిశీలన జాయింట్ కలెక్టర్ సమక్షంలో వీడియో సాక్షిగా పరిశీలన జరుపుతున్నామన్నారు. నిబంధనల మేరకు కూలీలకు చెల్లించాల్సిన ఖర్చులు, లోడింగ్., అన్లోడింగ్ చార్జీలు, రవాణా చార్జీలు, ఆయిల్ ఖర్చులు తదితర అన్ని ఖర్చులను పరిగణలోకి తీసుకొని ధరలు నిర్ణయించామని చెప్పారు. ఆయా ఖర్చులను గమనంలోకి తీసుకోకుండా అతి తక్కువ ధర కోట్ చేసిన వారిని ఎంపిక చేయలేమని, వారి సాంకేతిక అర్హతలను పరిశీలించిన తర్వాత నిబంధనలకు లోబడి మాత్రమే ఎంపిక చేస్తామని చెప్పారు. తక్కువ ధర కోట్ చేసి, అనంతరం ప్రజలను ఇబ్బంది పెట్టే ఎటువంటి చర్యలను ప్రోత్సహించబోమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# తడ వద్ద తీరం దాటిన వాయుగుండం

**- రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో భారీ వర్షాలు**

**- విశాఖ, కాకినాడ తీరాల్లో ఎగిసిపడ్డ అలలు**

అమరావతి (చైతన్యరథం): వాయుగుండం ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. రాయలసీమ జిల్లాలతో పాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, తూర్పుగోదావరి, విశాఖ జిల్లాల్లో కొన్ని చోట్ల జనజీవనం స్తంభించింది. విశాఖపట్నం, కాకినాడ తీరాల్లో పెద్ద ఎత్తు న సముద్రపు అలలు ఎగసిపడ్డాయి. విశాఖలోని ఆర్కే బీచ్ వద్ద అలలు దుకాణాలను తాకాయి. వర్షానికి అనకాపల్లి జిల్లా పెదగంట్యాడ మండలం కొంగపాలెంలో రేకుల షెడ్డు కూలింది. దీంతో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి.

కాకినాడ జిల్లాలోని యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ తీరంలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. భారీగా రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి: చెట్లు, విద్యుత్, స్తంభాలు, ఇళ్లు నేల కూలాయి. పశ్చిమగోదావరి జిల్లా అంతర్వేది తీరంలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. గోదావరి సంగమం వద్ద అలలు పెద్దఎత్తున ఎగసిపడ్డాయి. పల్లిపాలెంలో ఇళ్లు, బీచ్ రోడ్డును అలలు ముంచెత్తాయి. డా. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అల్లవరం మండలం ఓడలరేవు తీరంలో అలలు ఉధృతంగా ఎగసిపడి ఓఎన్‌జీసీ ప్లాంటును సముద్రపు నీరు తాకింది. అల్వా చెరువులను సముద్రం నీరు ముంచెత్తింది.

**తడ వద్ద తీరం దాటిన వాయుగుండం**

తిరుపతి జిల్లా తడ వద్ద వాయుగుండం గురువారం తెల్లవారు జామున తీరాన్ని దాటినట్లు వాతావరణశాఖ వెల్లడించింది. గడిచిన 6 గంటలుగా 22 కి.మీ వేగంతో కదిలి తీరాన్ని తాకినట్లు తెలిపింది. అనంతరం అల్పపీడనంగా బలహీనపడింది. ఈ ప్రభావంతో రాష్ట్రంలోని పలు తీర ప్రాంత, రాయలసీమ జిల్లాలతో పాటు ఉత్తర తమిళనాడులో భారీ వర్షాలు కురిశాయి.

**జలాశయాలకు చేరుతున్న వరద**

శ్రీసత్యసాయి జిల్లా సీకే పల్లి మండలం వెల్దుర్తి సమీపంలో చిత్రావతి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో వెల్దుర్తి, గంగినేపల్లి తండాలకు, ఎర్రోనిపల్లి, బ్రాహ్మణపల్లి, చిన్నప్పరెడ్డిపల్లి గ్రామాలకు రాకపోకలకు నిలిచి పోయాయి. వైఎస్సార్ జిల్లాలో గండికోట జలాశయం, మైలవరం జలాశ యాలకు వరద నీరు చేరుతోంది. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిండుకుండలా మారింది. పైడిపాలెం, వామికొండ, సర్వారాయ సాగర్ జలాశయాలకు కూడా వరద నీరు భారీగా చేరుతోంది. నెల్లూరు నగర శివారులోని ఆటోనగర్, చంద్రబాబు నగర్, తల్పగిరి కాలనీ, జొన్నవాడ రోడ్డు, పొట్టేపాలెం కలుజు ప్రాంతాల్లో వర్షం కారణంగా రహదారులపై నీరు నిలిచింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పంటలు తడిసి దెబ్బతిన్నాయి. అరబోసిన మొక్కజొన్న, వేరు శనగ తడిసి రైతులకు నష్టం వాటిల్లింది. పలుచోట్ల వరి నీటమునిగింది.

# పంచాయతీల బలోపేతం ప్రభుత్వ ధ్యేయం

- పేదల సొంతింటి కల నిజం చేస్తాం
- ఒక్కొక్కటిగా హామీలన్నీ అమలు
- స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్
- పల్లె పండుగలో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



అద్దంకి (చైతన్యరథం): పంచాయతీల బలోపేతానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉద్ఘాటించారు. 'పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు' కార్యక్రమంలో భాగంగా గురువారం బాపట్ల జిల్లా అద్దంకి మండలం మోదేపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రూ.30 లక్షల అంచనా వ్యయంతో సుమారు 800 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుండి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. వితంతు, వృద్ధాప్య పింఛన్ల కోరుతూ పలువురు వినతులు అందించగా అతిత్వరలో నూతన పింఛన్లు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతింటి కల నిజం చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో రోడ్ల పనులకు ఎక్కడా తట్ట మట్టి వేసిన పాపాన పోలేదన్నారు. తిమ్మాయపాలెం నుండి ఇలపావులూరు వరకు రోడ్డు మరమ్మతులకు 70 లక్షల రూపాయలు మంజూరు చేశామన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై శ్రద్ధ చూపాలని, పరిసరాల శుభ్రత పై ప్రజలకు ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

**హామీలన్నీ అమలు చేస్తాం**

జగన్ రెడ్డి ప్రభుత్వం పంచాయితీ సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చిందన్నారు. పంచాయతీల ఖాతాలో జమయిన 15వ ఆర్థిక సంఘం నిధులను లాగేసుకుని గ్రామాల్లో వీధిలైట్ల మరమ్మతులు, బ్లీచింగ్ పౌడర్ చల్లేందుకు కూడా డబ్బులు లేకుండా చేసి ఇబ్బందులకు గురి చేసిందని తప్పుబట్టారు. పంచాయతీలను బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. సర్పంచ్‌లను గౌరవిస్తూ, పంచాయతీ ఖాతాల్లోనే నిధులు జమ చేస్తూ, వారికే అధికారాలు కట్టబెట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అటు రాష్ట్రం, ఇటు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. అద్దంకి నియోజకవర్గంలో 40 కోట్ల రూపాయల పనులకు నిధులు మంజూరు చేశామన్నారు, గత జగన్ రెడ్డి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్‌ఎఫ్)ను నిర్వీర్యం చేసిందన్నారు. నేడు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడే పేదవారికి సీఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తోందన్నారు. అలాగే రాష్ట్రాభివృద్ధికి, ప్రజాసంక్షేమం కోసం ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు. అందులో భాగంగానే రూ.3 వేలు ఉన్న అవ్వాతాతల పింఛన్‌ను రూ. 4000కు పెంచిందన్నారు. అందించడమే అలాగే ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులకు భరోసా కల్పించామని, ఉద్యోగులకు ప్రతినెలా ఒకటవ తేదీన జీతాలు చెల్లిస్తూ, పేదలకు కేవలం రూ. 5 కే భోజనం అందిస్తూ నిరుపేదలకు అండగా నిలిచామన్నారు. ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి, రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకం ఇస్తామని చెప్పిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని గుర్తు చేశారు. దీపావళి నుండి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు.

**జగన్ ప్రచార పిచ్చికి పరాకాష్ట**

దేశంలో ఎప్పుడూ, ఎక్కడా లేని విధంగా వైసీపీ హయాంలో జగన్ రెడ్డి పట్టాదారు పాసు పుస్తకాలపై ఆయన బొమ్మను ముద్రించుకున్నారని విమర్శించారు. ఇది జగన్ రెడ్డి ప్రచార పిచ్చికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. ఇందుకోసం రూ.15 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు. పొలాల సరిహద్దు రాళ్లపై కూడా జగన్ బొమ్మను ముద్రించి రూ.700 కోట్ల ప్రజాధనం వృథా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సొమ్మును సక్రమంగా వినియోగించుకుని ఉంటే రాష్ట్రంలోని ఏదోఒక ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేదని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లే నాయకుడు చంద్రబాబు నాయుడు ఒక్కడే అని నమ్మి ప్రజలు రికార్డు స్థాయిలో సీట్లు అందించారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

# కేరళ తరహాలో తీరప్రాంత అభివృద్ధి





- ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయండి
- మత్స్యకారులకు పెంచిన వేట నిషేధ భృతి అమలుకు చర్యలు
- 8 ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధికి ప్రణాళిక
- గత టీడీపీ ప్రభుత్వంలో మత్స్యశాఖలో అమలైన పథకాల పునరుద్ధరణ
- మత్స్యశాఖపై సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్యరథం): కేరళ తరహాలో తీర ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులను రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. గురువారం సచివాలయంలో మత్స్య శాఖపై మంత్రి అచ్చెన్నాయుడు, శాఖ ముఖ్య కార్యదర్శి ఎమ్.ఎమ్. నాయక్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందించే భృతి రూ.20 వేలుకు పెంచి అందించే ప్రక్రియకు సన్నాహాలు చేయాలని, నిజమైన లబ్ధిదారుల ఎంపిక గురించి చేపట్టే సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారుల బోట్లకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో శాటిలైట్ కమ్యూనికేషన్ పరికరాలు అమర్చడం, డీజిల్ వినియోగం స్థానంలో మెరైన్ ఫ్యూయల్ వినియోగం వంటి కార్యక్రమాలు వేగవంతంగా చేపట్టాలని సూచించారు. మత్స్య శాఖలో ఇంజనీరింగ్ విభాగం ఏర్పాటు అంశంపై అధికారులతో చర్చించారు. సీడ్ స్టాకింగ్ వ్యవస్థను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. బాదంపూడి, కొవ్వలి సీడ్ పాండ్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 8 ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధికి దశలవారీగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

2014 - 2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వంలో విజయవంతంగా మత్స్యకారుల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలు తిరిగి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అందుకు బడ్జెట్ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని వెల్లడించారు. సమీక్షా సమావేశంలో మత్స్యశాఖ కమిషనర్ టి.డోలా శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆదర్శ కావ్యం రామాయణం అందరికీ అనుసరణీయం

- హామీ మేరకు రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతి
- బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం
- బీసీలకు అండగా కూటమి ప్రభుత్వం
- మంత్రి డోలా స్పష్టీకరణ



ఒంగోలు (చైతన్యరథం): భారతదేశంలో పుట్టిన మహనీయుల్లో వాల్మీకి మహర్షి ఒకరని, ఆయన రచించిన ఆదర్శ కావ్యం రామాయణం అందరికీ అనుసరణీయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డా. డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. గురువారం నాడు ఒంగోలు కలెక్టరేట్లో వాల్మీకి జయంతి కార్యక్రమంలో ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మంత్రి డోలా మాట్లాడుతూ....వాల్మీకి మహర్షి రామాయణంలో కుటుంబ బాంధవ్యాలు, పరిపాలన అంశాలు ఏ విధంగా ఉండాలనేది సమాజానికి తెలియజేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామన్నారు. బీసీల్లోని అన్ని కులాలను అభివృద్ధి చేస్తామని మంత్రి డోలా ఉద్ఘాటించారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ నామమాత్రంగా 57 బీసీ కార్పొరేషన్లు పెట్టారు కానీ, కనీసం చైర్మన్లు కూర్చోవడానికి కుర్చీలు కూడా ఇవ్వలేదని తప్పుబట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. అందుకునుగుణంగా నూతన పారిశ్రామిక విధానం తీసుకొచ్చాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టానికి శ్రీకారం చుట్టాం. బీసీలకు ఎన్డీయే ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుంది. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు, భవనాలకు మరమ్మతులు చేయించేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సేవాకార్యక్రమాలు చేసే వారి కోసం స్వీకార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కలెక్టర్‌కి అభినందనలు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తానని మంత్రి డోలా తెలిపారు.

# జీజీహెచ్‌ల్లో నాణ్యమైన వైద్యసేవలు ప్రజల హక్కు

- అందుకనుగుణంగా పనిచేయడం వైద్యసిబ్బంది బాధ్యత
- వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ స్పష్టీకరణ
- మెరుగైన వైద్యసేవల కోసం 30 అంశాల కార్యాచరణ ప్రణాళిక అమలుపై మంత్రి సుదీర్ఘ సమీక్ష
- గత రెండు నెలల్లో ఏ మేరకు మార్పు తెచ్చారని వివరాలు తెలుసుకున్న వైనం
- పలు అంశాల్లో భారీ మార్పులు తెచ్చామన్న జీజీహెచ్‌ల సూపరింటెండెంట్లు
- సూపరింటెండెంట్లు, వైద్య సిబ్బంది కృషిని ప్రశంసిస్తూనే, చేయాల్సింది చాలా ఉందన్న మంత్రి
- పట్టుదల, కృషితో జీజీహెచ్‌ల నిర్వహణ, సేవల్ని మెరుగుపర్చాలని దిశానిర్దేశం





అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ సర్వజనాసుపత్రుల (జీజీహెచ్) నిర్వహణ, సేవల్ని మెరుగుపర్చి వీటి పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని కలిగించేందుకు రెండు నెలల క్రితం రూపొందించిన 30 అంశాలతో కూడిన కార్యాచరణ ప్రణాళిక అమలుపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం వెలగపూడి సచివాలయంలో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, 16 సర్వజనాసుపత్రులు, విశాఖపట్నంలోని ఛాతి వ్యాధుల ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మూడు గంటల పాటు సాగిన సమీక్షలో అంశాల వారీగా జీజీహెచ్‌ల్లో చేపట్టిన చర్యలపై వివరాల్ని మంత్రి అడిగి తెలుసుకున్నారు. పలుచర్యలు చేపట్టామని ఆసుపత్రుల సూపరింటెండెంట్లు వివరించగా.... తద్వారా ఆసుపత్రుల నిర్వహణ, సేవల నాణ్యతలో వచ్చిన మార్పుల్ని ప్రజలు గమనించినప్పుడే సార్థకత ఉంటుందని, ఈ దిశగా ప్రసార మాధ్యమాల్లో వార్తలు వచ్చినట్లుగా తాను చూడలేదని మంత్రి వ్యాఖ్యానించారు. ఆసుపత్రుల అధికారులు తమ ప్రయత్నాల్ని, వాటి ఫలితాల్ని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలపాలని ఆయన సూచించారు.

సూపరింటెండెంట్లు, ఇతర వైద్య సిబ్బంది చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, ప్రభుత్వ వైద్య సేవల పట్ల ప్రజల్లో మరింత సానుకూల అభిప్రాయాన్ని కల్పించేందుకు మరింతగా శ్రమించి, గమనించదగ్గ మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వాసుపత్రులు కొన్ని పరిమితులకు లోబడి పనిచేస్తున్నా నాణ్యమైన సేవల్ని ఆశించే హక్కు ప్రజలకు ఉందని, వారి అంచనాల మేరకు పనిచేయడం ప్రభుత్వ వైద్య సిబ్బంది బాధ్యత అని మంత్రి అన్నారు. తమ బాధ్యతల్ని గుర్తించి పట్టుదలతో కృషి చేస్తే సత్ఫలితాల్ని సాధించవచ్చన్నారు. జీజీహెచ్‌ల్లో జరుగుతున్న కృషి, వాటి ఫలితాల్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాల్ని మదింపు చేసేందుకు తగు చర్యల్ని చేపడతామని మంత్రి తెలిపారు.

కాగా 30 అంశాల కార్యాచరణ ప్రణాళికలో మొదటి కొద్ది నెలల్లో చేపట్టాల్సిన కొన్ని చర్యలపై ఆసుపత్రుల సూపరింటెండెంట్లు తెలిపిన ప్రగతి వివరాలు ఇలా ఉన్నాయి.

1) సాయంకాలం ఓపీ సేవలు అందిస్తున్న ఆసుపత్రులు-17
2) రోగులు, సహాయకుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్న ఆసుపత్రులు-17
3) ఫిర్యాదులు, సలహాల పెట్టెలను ఏర్పాటు చేసిన ఆసుపత్రులు -17
4) ఆసుపత్రులు అందిస్తున్న సేవల వివరాల్ని తరచుగా ప్రజలకు మీడియా ద్వారా తెలియజేస్తున్న ఆసుపత్రులు-15
5) స్పెషలిస్టులు, సీనియర్ డాక్టర్ల ద్వారా మధ్యాహ్నం ఓపీ సేవల్ని అందిస్తున్న ఆసుపత్రులు-15
6) రోగులు, సహాయకులు ప్రయోజనాలతో సైన్ బోర్డుల్ని ఏర్పాటు చేసిన ఆసుపత్రులు-14
7) ఓపీ సేవలకు సమీపంలోనే రక్త నమూనాల సేకరణ జరుపుతున్న ఆసుపత్రులు -14
8) వైద్యులు, ఇతర సిబ్బంది హాజరును పటిష్టంగా పర్యవేక్షిస్తున్న ఆసుపత్రులు -14
9) ఆసుపత్రులు, ప్రాంగణాల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించిన ఆసుపత్రులు-13
10) రోగులకు కేవలం అరగంట సమయంలో ఓపీ రిజిస్ట్రేషన్ కల్పిస్తున్న ఆసుపత్రులు-12

మధ్య, దీర్ఘ కాలిక వ్యవధిలో పూర్తి చేయాల్సిన, వివిధ ఆసుపత్రులు చేపట్టిన చర్యల గురించి కూడా ఈ సమావేశంలో క్షుణ్ణంగా చర్చించారు. రెండు నెలల క్రితం రూపొందించిన 30 అంశాల కార్యాచరణ ప్రణాళికను నిర్దేశించిన విధంగా వివిధ కాలపరిమితుల్లో నిబద్ధతతో అమలు చేసి ప్రజోపయోగం కోసం సత్ఫలితాల్ని సాధించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు.

ప్రజలకు మెరుగైన సేవల్ని అందించడానికి రూ.240 కోట్ల విలువైన వివిధ డయాగ్నోస్టిక్ పరికరాల అవసరం ఉందని, రోగులకు సేవలందించేందుకు 725 మంది సహాయకులు, 300 మంది స్టాఫ్ నర్సుల అవసరం ఉందని వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు మంత్రికి వివరించారు. అదే విధంగా వివిధ ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత ముఖ్యంగా రేడియాలజిస్టులు, రేడియోగ్రాఫర్ల కొరత ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ అవసరాలతో పాటు గతంలో అందిన సమాచారం మేరకు పారామెడికల్, ల్యాబ్ టెక్నీషియన్ల కొరతను కూడా తీర్చడానికి తగు చర్యల్ని చేపట్టాలని తమ శాఖ ఉన్నతాధికారుల్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.

# వాల్మీకుల డిమాండ్‌ను పార్లమెంట్‌లో వినిపించాలి

◆జిల్లా ఎంపీలు ఇందులో చొరవ తీసుకోవాలి

◆వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో

## ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి



రాప్తాడు (చైతన్యరథం): వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టాలని.. ఈ విషయంలో జిల్లా ఎంపీలు చొరవ తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం నగర శివారులోని బల్లా కన్వెన్షన్ హాల్లో జరిగిన వాల్మీకి మహర్షి రాష్ట్ర స్థాయి జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో తాను, కాల్వ శ్రీనివాసులు మంత్రులుగా ఉన్నప్పుడు జిల్లాలోని మెజార్టీ జనాభా ఉన్న బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన కూడా ఆ రోజు సానుకూలంగా స్పందించి.. అసెంబ్లీలో తీర్మానం చేశారన్నారు. కానీ ఈ అంశాన్ని పార్లమెంట్ కు తీసుకెళ్లి.. వాల్మీకుల ఆకాంక్ష నెరవేరే సమయానికి ప్రభుత్వం మారిందన్నారు. గత ప్రభుత్వంలో ఈ అంశంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన కులాల్లో బోయలు ఉన్నారన్నారు. వారి కోసం ఉమ్మడి జిల్లా ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ చొరవ తీసుకుని పార్లమెంట్ లో ప్రస్తావించాలన్నారు. ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై పార్లమెంట్ లో వాల్మీకుల గళాన్ని వినిపించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి వాల్మీకుల పై ఎంత ప్రేమ చూపుతున్నారని.. అందుకే రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా వాల్మీకి జయంతిని నిర్వహిస్తున్నారన్నారు. అనంతపురం జిల్లాలో ఈ పండుగను జరుపుకునే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# మడకశిరలో సైకిల్ ఎక్కిన 60 కుటుంబాలు

◆ వైసీపీకి రాజీనామా చేసిన పలువురు ఆపార్టీ నాయకులు

మడకశిర (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పలువురు వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరుతున్నారు. గురువారం టీడీపీ ఎమ్మెల్యే ఎమ్.ఎస్ రాజు, నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 60 కుటుంబాలు టీడీపీలో చేరాయి. గత ఐదు సంవత్సరాలు మడకశిర పట్టణంలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని కూటమి ప్రభుత్వం 120 రోజుల్లోనే అభివృద్ధి పనులు పెద్దఎత్తున చేపట్టడం సంతోషంగా ఉందని కాబట్టే తామంతా టీడీపీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అవినీతిపరులైన వైసీపీ నేతలు టీడీపీపై ఆరోపణలు చేయడం దుర్మార్గం

◆మండిపడ్డ టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్

## అధ్యక్షులు ఎం. ధారునాయక్

విజయవాడ (చైతన్యరథం): అవినీతిపరులైన వైసీపీ నేతలు టీడీపీపై ఆరోపణలు చేయడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు ఎం.ధారునాయక్ వ్యాఖ్యానించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ప్రభుత్వ మద్యం దుకాణాల్లో 'జే బ్రాండ్ల' మద్యం మాత్రమే విక్రయించే వారని, వినియోగదారులు కోరుకున్న బ్రాండ్లు అందుబాటులో ఉండేవి కాదన్నారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లను తొలగించి వైసీపీ నాయకులు తయారు చేసే కల్తీ మద్యాన్ని తీసుకొచ్చి ప్రజల రక్తమాంసాలతో వ్యాపారం చేశారని మండిపడ్డారు. సింగిల్ టీ తాగి డిజిటల్ పేమెంట్ చేస్తున్న ఈ రోజుల్లో మద్యం షాపుల్లో మాత్రం డిజిటల్ చెల్లింపులను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసి వినియోగదారుల్ని దోచుకుందన్నారు. ప్రజల్ని జె ట్యాక్స్ వసూల్ చేసిన వైసీపీ నేతలు కూడా ఇప్పుడు తమపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని ధారునాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన 120 రోజుల్లోనే నూతన మద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చికల్తీ మద్యాన్ని తొలగించి నాణ్యమైన మద్యాన్ని అందుబాటు ధరల్లో ఉంచిందన్నారు. 120 రోజుల కూటమి పాలనలో ఇప్పుడిప్పుడే పరిపాలన గాడిలో పడుతుందని ప్రజలు సైతం సహకరించాలని ధారునాయక్ వ్యాఖ్యానించారు.

# సజ్జల పోలీసులకు చెప్పినవన్నీ అబద్ధాలే

◆టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ధ్వజం



విజయవాడ, (చైతన్యరథం): మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంపైన, చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన వారు ఎంతటివారైనా తప్పించుకోలేరని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. మంగళగిరిలో పోలీసులకు సజ్జల చెప్పేవన్నీ అబద్ధాలేనని, నాకేమీ తెలియదనటం దుర్మార్గమన్నారు. విజయవాడలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్‌కు ఐదేళ్లు ప్రజలు అవకాశం ఇస్తే తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులపైన, చంద్రబాబుపై కక్షపెంచుకొని అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని మండిపడ్డారు. దీంతో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పి 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నేతలకు, జగన్‌కు, సజ్జలకు సిగ్గు రాలేదని ఆయన విమర్శించారు. తెలుగుదేశం కార్యాలయంపై దాడి జరగలేదని సజ్జల అనటం సిగ్గుచేటు అన్నారు. సజ్జల చెప్పిన మాటలు దొంగే దొంగ దొంగ అని అరిచినట్టు ఉందని ఆయన తెలిపారు.చంద్రబాబు అచ్చెనాయుడు, కొల్లి రవీంద్ర, దూళిపాళ్ల నరేంద్ర , దేవినేని ఉమామహేశ్వరరావు, పట్టాభి వంటి అనేక మందిపై వైసిపి పెట్టినవి అక్రమ కేసులు కాదా?అని సజ్జలను ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేస్తే కేసులు పెట్టడం తప్పేంటి అని సజ్జలను ఆయన నిలదీశారు.

# నరసరావుపేటలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు

◆పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన

## టీడీపీ ఎమ్మెల్యే అరవిందబాబు



నరసరావుపేట (చైతన్యరథం): పల్లెలు అభివృద్ధి చెందాలన్న దృఢ సంకల్పంతో ఎన్డీయే ప్రభుత్వం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం చేపట్టింది. నియోజకవర్గ ఎమ్మెల్యే అరవింద బాబు గురువారం నరసరావుపేట మండలం పరిధిలోని చిన్నతురకపాలెం, చింతలపాలెం, గోనెపూడి, గురువాయపాలెం గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో అభివృద్ధి పండుగ సంబరం జరుగుతున్నాయని, ఐదేళ్ల తర్వాత పల్లెల్లో పండుగ వాతావరణం కనిపిస్తుందని ఎమ్మెల్యే చదలవాడ అన్నారు. ప్రజా సంక్షేమాభివృద్ధే ముఖ్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో హామీల మేరకు మౌలిక వసతులు కల్పనలో భాగంగా రోడ్లు, డ్రైన్లు, తాగునీటికి ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలం కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత

◆నియోజకవర్గ పర్యటనలో ఎమ్మెల్యే రామమోహన్



విజయవాడ (చైతన్యరథం): తన నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటిని పరిష్కరించడానికే తాను అధిక ప్రాధాన్యత ఇస్తానని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్ రాణిగారితోట, మల్లెల తిరుపతమ్మ వీధిలో రామమోహన్ గురువారం ఉదయం పర్యటించి డ్రైనేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... స్థానికంగా ఉన్న సమస్యలను టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులకు లేదా తన కార్యాలయంలో నేరుగా తెలియజేస్తే వాటిని సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని చెప్పారు. తాను నిత్యం నియోజకవర్గ పరిధిలోని డివిజన్లల్లో పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను స్వయంగా తెల్సుకుని పరిష్కరిస్తున్నానని, తన డివిజన్ పర్యటనలో తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే ఆయా శాఖల అధికారులకు వివరించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చేస్తున్నానని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికే తాను అధిక ప్రాధాన్యత ఇస్తానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తలపాటి ప్రసాద్, వేల్పుల శౌరి, మర్రి వెంకట సుబ్బయ్య, పగడాల వెంకటేశ్వర రెడ్డి, పత్తి రామారావు, భద్ర, షేక్. అమీనా, రాయవరపు అశోక్, తదితరులు ఉన్నారు.

# పల్లె పండుగతో గ్రామీణాభివృద్ధికి శ్రీకారం

◆82 లక్షలతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

◆పల్లెటూళ్లకు పూర్వ వైభవం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో పల్లెటూళ్ళు ప్రగతి బాట పట్టనున్నాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొనేందుకు మైపాడు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి పడమరపాళెం మత్స్యకారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. పడమరపాలెం మత్స్యకార కాలనీలో నిర్మిస్తున్న బంగారమ్మ ఆలయ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం 10 లక్షల వ్యయంతో మైపాడు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలను రూ.82 లక్షల వ్యయంతో, ఇందుకూరు పేట మండలం లోని వివిధ గ్రామాలలో జరగనున్న అభివృద్ధి పనులకు ఆమె శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆగష్టు 23వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభల ద్వారా తీర్మానాలు చేసి 13 వేల 326 గ్రామ పంచాయితీల్లో 4,500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులు చేస్తూ పల్లెలకు పూర్వవైభవం తెచ్చే దిశగా కృషి చేస్తోందన్నారు. కాంట్రాక్టర్ల ప్రమేయం లేకుండా గ్రామస్థులే నాణ్యతా ప్రమాణాలు పాటించి అభివృద్ధి పనులు చేసుకోవాలని సూచించారు. రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. పల్లె పండుగ పేరిట వారీగా దశల ప్రతి గ్రామానికి ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందించే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు, మెరుగైన పారిశుధ్య నిర్వహణకై డ్రైన్లు లాంటి మౌలిక సదుపాయాలను కల్పించే కార్యక్రమమే పల్లె పండుగని వెల్లడించారు. ఓ వైపు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే మరో వైపు కనీస వసతులు లేని పల్లెటూళ్లకు మౌలిక కల్పిస్తూ సంక్షేమంతో పాటు అభివృద్ధి సాధించగల సామర్థ్యం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే ఉందన్నారు.





## హర్యానా ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం

చండీగఢ్: హర్యానా ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 90 అసెంబ్లీ స్థానాలకు గానూ 48 చోట్ల బీజేపీ గెలుపొందింది. గవర్నర్ బండారు దత్తాత్రేయ నాయబ్ సింగ్‌తో ప్రమాణం చేయించారు. సీఎంతోపాటు అనిల్ విజ్, క్రిషన్ లాల్ పన్వార్, రావ్ నర్బీర్ సింగ్, మహిపాల్ ధండా, విపుల్ గోయెల్, అరవింద్ కుమార్ శర్మ, శ్యామ్ సింగ్ రాణా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడ సీఎం సహా 14 మంది మంత్రులు ఉండే అవకాశం ఉంది. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు హాజరయ్యారు.

## సుప్రీంకోర్టు తదుపరి సీజేగా జస్టిస్ సంజీవ్ ఖన్నా

◆కేంద్ర ప్రభుత్వానికి సీజేఐ సిఫారసు



న్యూఢిల్లీ: దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తదుపరి సీజేగా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులయ్యే అవకాశం ఉంది. ఈమేరకు తన తర్వాత భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ప్రస్తుత సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ సిఫార్సులకు కేంద్రం ఆమోదం తెలిపితే సుప్రీంకోర్టు 51వ సీజేగా జస్టిస్ ఖన్నా నియమితులు కానున్నారు.

నిబంధనల ప్రకారం ఈ ప్రతిపాదనను ప్రస్తుత సీజేఐ లేఖ రూపంలో కేంద్ర న్యాయశాఖకు పంపుతారు. ఆ లేఖను కేంద్ర న్యాయశాఖ ప్రధానమంత్రి పరిశీలన కోసం పంపనుంది. ఆయన ఆమోదం తర్వాత రాష్ట్రపతికి చేరుకుంటుంది. అంతిమంగా రాష్ట్రపతి అనుమతితో తదుపరి ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు చేపడతారు.

సంప్రదాయం ప్రకారం సీజేఐ తన తర్వాత ఆ పదవిని చేపట్టేందుకు సుప్రీంకోర్టులోని అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్‌గా ఉన్నారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ఈ ఏడాది నవంబరు 11తో ముగియనుంది. ఆ మరుసటిరోజున అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సీజేఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు.

## బీహార్‌లో కల్తీ మద్యం ఘటన: 20కి చేరిన మృతులు

పాట్నా: సంపూర్ణ మద్య నిషేధం అమలులో ఉన్న బిహార్ రాష్ట్రంలో మరోసారి కల్తీ మద్యం కాటేసింది. సివాన్, సారణ్ జిల్లాల్లో ఈ కల్తీ మద్యం కారణంగా మృతిచెందిన వారి సంఖ్య 20కి పెరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ముగ్గురిని అరెస్టు చేసినట్లు సివాన్ ఎస్పీ అమితేశ్ కుమార్ గురువారం వెల్లడించారు. కల్తీ మద్యం విక్రయాలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గానూ పంచాయతీ బీట్ పోలీసు అధికారులను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

అక్టోబరు 15న సివాన్, సారణ్ జిల్లాలకు చెందిన కొందరు కల్తీ మద్యం తాగి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. వీరిని ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఇప్పటివరకు 20 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## ఫెమినా మిస్ ఇండియాగా నిఖిత పోర్వాల్

ముంబయి: ఈ ఏడాది ఫెమినా మిస్ ఇండియా-2024 కిరీటాన్ని నిఖిత పోర్వాల్ సొంతం చేసుకున్నారు. ముంబయిలోని ఫేమస్ స్టూడియోస్‌లో జరిగిన ఈవెంట్‌లో మధ్యప్రదేశ్‌కు చెందిన నిఖిత విజయం సాధించారు. మిస్ వరల్డ్ పోటీల్లో భారత్ తరఫున



ఆమె ప్రాతినిధ్యం వహించనున్నారు. రేఖా పాండే, ఆయుశీ ధొలకియా మొదటి, రెండవ రన్నరప్‌లుగా నిలిచారు. 60వ ఫెమీనా మిస్ ఇండియా పోటీల్లో భాగంగా 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన అందాల భామలు పోటీపడ్డారు. కేవలం తమ అందాలతోనే కాదు, ప్రతిభతోనూ జడ్జిల నుంచి ప్రశంసలు అందుకున్నారు. తుది పోరులో అదరగొట్టిన నిఖిత పోర్వాల్ కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. టైటిల్ గెలిచిన తర్వాత సోషల్ మీడియా వేదికగా ఉజ్జయినికి చెందిన నిఖిత తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. " ఇప్పుడు నేను అనుభవిస్తోన్న ఆనందాన్ని వర్ణించలేను. ఇదంతా ఇప్పటికీ నమ్మలేకపోతున్నా.. కానీ నా తల్లిదండ్రుల కళ్లలోని ఆనందం చూసి గర్వంగా ఉంది. నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది. ఇంకా నేను సాధించాల్సిన విజయాలు చాలా ఉన్నాయి" అని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. గతేడాది మిస్ ఇండియాగా నిలిచిన నందినిగుప్తా విజేతకు కిరీటాన్ని అలంకరించారు. ఇక, రన్నరప్‌లు రేఖ స్వస్థలం దాద్రా అండ్ నగర్ హవేలీ కాగా.. ఆయుశీది గుజరాత్.

## పౌరసత్వ చట్టం-1955లోని సెక్షన్ 6ఎ సరైనదే

◆సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టీకరణ



న్యూఢిల్లీ: పౌరసత్వ చట్టం-1955లోని సెక్షన్ 6ఎ రాజ్యాంగ బద్ధతను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది. సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం గురువారం 41 మెజార్టీతో తీర్పును వెలువరించింది. న్యాయమూర్తుల్లో జస్టిస్ పార్దీవాలా మాత్రమే ఇది రాజ్యాంగ విరుద్ధమంటూ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఈసందర్భంగా చంద్రచూడ్ మాట్లాడుతూ, "అక్రమ వలసలకు అస్సాం అకార్డ్ ఓ రాజకీయ పరిష్కారం. అదే సమయంలో సెక్షన్-6ఎ అనేది చట్టబద్ధమైన మార్గం. ఈ నిబంధనలు రూపొందించడానికి మెజార్టీతో కూడిన పార్లమెంటుకు శక్తి ఉంది. మానవీయ ఆందోళనలను పరిష్కరించడంతో పాటు, స్థానికుల ప్రయోజనాలను కాపాడే సమతౌల్యత ఈ సెక్షన్‌కు ఉంది. ఇక దీనిలోని కటాఫ్ డేట్‌గా నిర్ణయించిన 1971 మార్చి 25 అనేది సరైనదే. ఎందుకంటే అప్పటికే బంగ్లాదేశ్ యుద్ధం ముగిసింది. బంగ్లాదేశ్ యుద్ధం నేపథ్యంలోనే ఈ సెక్షన్ తీసుకొచ్చిన విషయాన్ని ఇది చెబుతోంది. ఈ సెక్షన్ అంత ఎక్కువగా జనాభాను కలుపుకోలేదు. మరీ తక్కువగాను విలీనం చేసుకోలేదు" అని పేర్కొన్నారు.

పౌరసత్వ చట్టం-1955 సెక్షన్ 6ఎ ప్రకారం.. 1966 జనవరి నుంచి 1971 మార్చి 25లోపు అస్సాంకు వచ్చిన వలసదారులు పౌరసత్వం కోరవచ్చు. ఈ నిబంధనను 1985లో అస్సాం అకార్డ్ తర్వాత తీసుకొచ్చారు. అస్సాంలోకి బంగ్లాదేశ్ వలసలపై ఉద్యమించిన వారితో కేంద్ర ప్రభుత్వం చేసుకొన్న ఒప్పందమే ఇది. దీని చట్టబద్ధతపై అస్సాంలోని కొన్ని స్థానిక గ్రూపులు న్యాయస్థానంలో సవాలు చేశాయి. ఇది రాజ్యాంగ పీఠికకు విరుద్ధమని, పౌరహక్కుల ఉల్లంఘనగా పేర్కొంటూ రాజకీయ హక్కులను హరించడమేనని వాదించాయి.

## రూ.1200 కోట్ల కుంభకోణం దర్యాప్తులో ఫోర్జరీ

◆మహారాష్ట్ర ఐపీఎస్ అధికారిణి

భాగ్యశ్రీ నవ్‌టేక్‌పై సీబీఐ కేసు



ముంబై: భారీ కుంభకోణం కేసు దర్యాప్తులో ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఐపీఎస్ అధికారిణిపై ఆరోపణలు వచ్చాయి. సీఐడీ దర్యాప్తులో ఇది బయటపడింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) ఆమెపై కేసు నమోదు చేసింది. మహారాష్ట్రలోని జల్గావ్‌లో ఉన్న భైచంద్ హీరాచంద్ రైసోని క్రెడిట్ సొసైటీలో రూ.1,200 కోట్ల కుంభకోణం వెలుగుచూసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ పేరుతో వందలాది వ్యక్తులను ఆ సంస్థ మోసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.

కాగా, 2020 నుంచి 2022 వరకు ఆర్థిక నేర విభాగం డీసీపీగా ఉన్న ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్ ఈ స్కామ్‌పై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు నేతృత్వం వహించారు. అయితే ఒకేరోజు ఒకే నేరం కింద మూడు కేసులు నమోదు చేయడం, ఫిర్యాదుదారులు హాజరుకాకుండానే వారి సంతకాలను ఫోర్జరీ చేయడం, తప్పుడు పత్రాలు సృష్టించడంలో ఆమె ప్రమేయం ఉన్నట్లు సీఐడీ విచారణలో వెల్లడైంది. దీంతో సీఐడీ నివేదిక ఆధారంగా ఈ వ్యవహారంపై కేసు నమోదు చేయాలని పూణె పోలీసులను మహారాష్ట్ర హెూంశాఖ ఆదేశించింది. మరోవైపు 2020లో ఈ కుంభకోణం కేసును సీబీఐకి బదిలీ చేశారు. దీంతో 12 బ్యాంకులను మోసం చేసినందుకు ఢిల్లీకి చెందిన కంపెనీ డైరెక్టర్లపై అవినీతి, చీటింగ్ కేసు నమోదైంది. అలాగే ఈ స్కామ్‌పై దర్యాప్తులో ఫోర్జరీ, తప్పుడు పత్రాలు సృష్టించడం వంటి నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలున్న ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్‌పై కేసు నమోదు చేసినట్లు సీబీఐ గురువారం ప్రకటించింది. భారత శిక్షాస్మృతిలోని 120-బీ, 466, 474, 201 సెక్షన్లకు సంబంధించి ఆమెపై అభియోగాలు మోపినట్లు పేర్కొంది.

## పట్టాలు తప్పిన అగర్తల-ముంబై ఎక్స్‌ప్రెస్ రైలు

◆పలువురికి గాయాలు

◆అస్సాంలోని దిబోలాంగ్ స్టేషన్ వద్ద ఘటన



గౌహతి: అగర్తల-ముంబై ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. రైలు ఇంజిన్, ఎనిమిది కోచ్‌లు ఒక పక్కకు ఒరిగిపోయాయి. రైలు ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. త్రిపుర రాజధాని అగర్తల నుంచి మహారాష్ట్ర రాజధాని ముంబైకి వెళ్తున్న అగర్తల-లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదానికి గురైంది. గురువారం మధ్యాహ్నం 3:55 గంటలకు అస్సాంలోని దిబోలాంగ్ స్టేషన్ వద్ద పట్టాలు తప్పింది. లుండింగ్, బాదర్‌పూర్ హిల్ సెక్షన్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. రైలు ఇంజిన్‌తోపాటు ఎనిమిది కోచ్‌లు పట్టాలు తప్పి ఒక వైపునకు ఒరిగిపోయాయి. ఈ సంఘటనలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ఇదిలావుండగా యాక్సిడెంట్ రిలీఫ్ ట్రైన్ సంఘటన స్థలానికి చేరుకున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రైలు ఇంజిన్, ఎనిమిది బోగీలు పట్టాలు తప్పినట్లు వివరించారు. ఈ ప్రమాదంలో కొందరు ప్రయాణికులు గాయపడినట్లు అధికారులు తెలిపారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం నమోదు కాలేదని చెప్పారు. ఈ సంఘటన నేపథ్యంలో లుమ్‌డింగ్-బాదర్‌పూర్ సెక్షన్‌లో రైళ్ల రాకపోకలను నిలిపివేసినట్లు రైల్వే అధికారులు వెల్లడించారు.

## ముంబయి-లండన్ ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు

ముంబయి: విమానాలకు బాంబు బెదిరింపులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే గురువారం విస్తారా విమానానికి బెదిరింపులు రావడంతో విమానాన్ని దారి మళ్లించిన విషయం తెలిసిందే. తాజాగా ఎయిర్ ఇండియా విమానానికి సైతం బెదిరింపులు వచ్చాయి. ముంబయి నుంచి లండన్‌కు బయలుదేరిన విమానానికి బెదిరింపులు రావడంతో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఫ్లైట్ మానిటరింగ్ వెబ్‌సైట్ 'ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం.. ఎయిర్ ఇండియా బోయింగ్ 777 విమానం ముంబయి నుంచి ఉదయం 7:05 గంటలకు (భారత కాలమానం ప్రకారం) టేకాఫ్ అయ్యింది. తూర్పు ఇంగ్లండ్ వైపు వెళ్తున్న సమయంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. విమానం ఏఐ129 లండన్‌లోని హీత్రూ విమానాశ్రయంలో మధ్యాహ్నం 12:05 గంటలకు (యూకే కాలమానం ప్రకారం) దిగాల్సి ఉంది.

అయితే, గంట ముందుగానే ఎమర్జెన్సీని ప్రకటించారు. విమానం హీత్రూ విమానాశ్రయంలో సేఫ్‌గా ల్యాండ్ అయ్యిందని వెబ్‌సైట్ పేర్కొంది. ఇదిలా ఉండగా.. వరుసగా నాలుగు రోజులుగా విమానాలకు బాంబు బెదిరింపులు కొనసాగుతున్నాయి. నాలుగు రోజుల్లో కనీసం 20కిపైగా విమానాలకు బెదిరింపులు రావడంతో కలకలం సృష్టిస్తున్నది. ఇంతకు ముందు ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి ముంబయికి వస్తున్న విస్తారా విమానానికి సైతం బెదిరింపులు వచ్చాయి. బోయింగ్ 787 విమానంలో 147 మంది ప్రయాణికులు ఉన్నారు. సోషల్ మీడియా బెదిరింపులు వచ్చిన తర్వాత సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినట్లు విస్తారా ప్రతినిధి తెలిపారు.